



# విజయభాను






విశాఖపట్నం, బుధవారం 27-12-2017 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 104 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## గుజరాత్ నూతన సీఎంగా విజయ్ రూపానీ ప్రమాణ స్వీకారం



గాంధీనగర్ : గుజరాత్‌లో నూతన ప్రభుత్వం ఏర్పాటైంది. ముఖ్యమంత్రిగా విజయ్ కుమార్ రమణిక్ లాల్ రూపానీ చేత గవర్నర్ ఓ పీ కోహ్లీ ప్రమాణ స్వీకారం చేయించారు. నితిన్ కుమార్ రథీలాల్ పటేల్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిద్దరూ దైవసాక్షిగా, గుజరాతీలో ప్రమాణం చేశారు. విజయ్ రూపానీ ముఖ్యమంత్రి పదవిని, నితిన్ పటేల్ ఉప ముఖ్యమంత్రి పదవిని చేపట్టడం వరుసగా ఇది రెండోసారి. రాష్ట్రంలో వరుసగా తరువాయి 2లో

## జన్మభూమి ప్రారంభంలోపు
# వినతులన్నీ పరిష్కరించాలి

- విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అనుసరిస్తున్న విధానాన్ని అన్ని జిల్లాల కలెక్టర్లూ అనుసరించాలి
- రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




విశాఖపట్నం : పరిష్కార వేదిక, మీకోసం కార్యక్రమాల్లో అందిన వినతులు అన్నింటినీ జన్మభూమి-మాఊరు కార్యక్రమం ప్రారంభం లోపు పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా వినతుల పరిష్కార ప్రగతి, జన్మభూమి-మాఊరు కార్యక్రమం ఏర్పాట్లను జిల్లాల వారీగా సమీక్షించారు. వచ్చేఏడాది జనవరి 2 నుండి 12 వరకూ జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రజా వినతుల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. మా వినతులు ఏమయ్యాయని ప్రజలు సమావేశాల్లో నిలదీయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వీలయిన వాటికి పరిష్కార మార్గాలు చూపాలని అధికారులకు సూచించారు. విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అనుసరిస్తున్న విధానాన్ని అన్ని జిల్లాల కలెక్టర్లు అనుసరించాలని, ఒక శాఖకు చెందిన వినతులు మరో శాఖ లాగిన్‌లో ఎక్కడ ఎక్కువగా ఉన్నాయో గుర్తించి, ఆయా శాఖలకు చెందిన యూసర్ ఐ.డి., పాస్ వర్డులను వినతులు పరిష్కరించాల్సిన శాఖలకు అంద జేస్తూ, నేరుగా ఆ లాగిన్ నుండే వినతులను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జనవరి 2 నుండి 12వ తేదీ లోపు తరువాయి 2లో



## పాక్ అధికారుల అకృత్యాలు

- కుల్‌భూషణ్ భార్య చేత
- బొట్టు చెరిపించి..
- మంగళసూత్రం తొలగించి..



దిల్లీ: గూఢచర్య ఆరోపణలపై పాక్ జైల్లో ఉంటున్న భారత నేవీ మాజీ తరువాయి 2లో

## ఢిల్లీ వాసులకు న్యూ ఇయర్ షాక్!



న్యూఢిల్లీ: ఢిల్లీ నగరవాసులకు కేజ్రీవాల్ ప్రభుత్వం గట్టి షాక్ ఇచ్చింది. అసలే నీటికొరతతో ఇబ్బందులు పడే నగర ప్రజలను కొత్త సంవత్సరంలో మరింత ఆందోళనలో పడేసింది. నీటి వినియోగంపై పన్నులు పెంపు నిర్ణయానికి జల్‌బోర్డు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు నీటి వినియోగంపై భారీగా పన్నును విధిస్తూ మంగళవారం నిర్ణయం తీసుకుంది.

తాజా ఆదేశాల ప్రకారం ఇకపై ఇంటికి నెలకు 20వేల లీటర్ల వినియోగ పరిమితి మించితే ఇక బాదుడు తప్పదు. ఉచితంగా తరువాయి 2లో

## న్యూఇయర్‌లో అతిగా తాగొద్దు



హైదరాబాద్‌: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వాహన తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తామని హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ రంగనాథ్ తెలిపారు. నగరవ్యాప్తంగా 100 బృందాలు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తామని వెల్లడించారు. మోతాదుకు మించి మద్యం సేవించి పట్టుబడితే.. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిసెంబర్ 31 రాత్రి 10 గంటల నుంచి జనవరి ఒకటో తేదీ 5 గంటల వరకు తనిఖీలు కొనసాగుతాయని పేర్కొన్నారు. మద్యం తాగి పట్టుబడిన తరువాయి 2లో

# దేవుడు శాసిస్తే రేపే రాజకీయాల్లోకి వస్తా

### రాజకీయాలు నాకు కొత్తేం కాదు
### అభిమానులతో సమావేశమైన రజనీకాంత్



చెన్నై: సూపర్‌స్టార్ రజనీకాంత్ మంగళవారం చెన్నైలోని రాఘవేంద్ర మండపంలో అభిమానులతో సమావేశమయ్యారు. నేటినుంచి డిసెంబర్ 31 వరకు అభిమానులతో సమావేశం కానున్నారు. 18 జిల్లాలకు చెందిన దాదాపు వెయ్యి మంది అభిమానులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రజనీ రాజకీయ రంగ ప్రవేశం చేస్తారా? లేదా? అని చాలా కాలంగా అభిమానులు ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారు. ఈ విషయంపై డిసెంబర్ 31న తానే స్వయంగా ప్రకటిస్తానని రజనీ తెలిపారు. 'యుద్ధం వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉందాం. దేవుడు శాసిస్తే రాజకీయాల్లోకి వస్తాను. మిమ్మల్ని మళ్లీ కలుసుకున్నందుకు సంతోషంగా ఉంది. ఈ సమావేశం ఏర్పాటు చేయాలని ముందుగానే ప్లాన్ చేశాను. రాజకీయ విషయంలో నేను తీసుకునే నిర్ణయం ప్రజలకు ఎంతవరకు మేలు చేస్తుంది అని బాగా ఆలోచించాలి. నాకు రాజకీయాలు కొత్తేం కాదు. కాకపోతే ఆలస్యమైందంతే. రాజకీయాల్లోకి రావడం అంటే విజయం సాధించేసినట్లే. ఏ విషయం అన్నది డిసెంబర్ 31న ప్రకటిస్తాను.నేను రాజకీయాల్లోకి వస్తానని చెప్పడం లేదు. డిసెంబర్ 31న నా తరువాయి 2లో

# ఏపీని డిజిటల్ హబ్‌గా మారుస్తా

- నేడు ఏపీలో రాష్ట్రపతి..
- ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ ప్రారంభం
- ప్రతీ ఇంటికీ ఇంటర్‌నెట్, టెలిఫోన్, టీవీ ఛానెళ్లు
- కేవలం రూ. 149/-లకే..
- భూగర్భంలో హైస్పీడ్ ఫైబర్ ఆప్టికల్ లైన్లు
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతిః ఏపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టును రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బుధవారం ప్రారంభించనున్నారు. ఏపీని డిజిటల్ హబ్‌గా మార్చే క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టారు. ఫైబర్ గ్రిడ్ ద్వారా ప్రజలకు మూడు సేవలు అందుబాటులోకి వస్తాయి. దీని వల్ల ప్రతి ఇంటికీ ఇంటర్నెట్, టెలిఫోన్, 250 వరకు టీవీ చానళ్ల ప్రసారాలు పొందుతారు. అపరిమిత కాలింగ్, వీడియో కాలింగ్, కాన్ఫరెన్స్ సదుపాయం కూడా ఉంటుంది. కేవలం రూ.149 లతో ఈ సౌకర్యాలు పొందడం విశేషం. దీంతో ప్రపంచంలో అత్యంత చౌక ధరకు ఇంటర్నెట్‌ను అందించే రాష్ట్రంగా ఏపీ నిలవబోతుంది. ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టు తొలి దశను చంద్రబాబునాయుడు 2016 మార్చి 17 న విశాఖలో ప్రారంభించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టును బుధవారం రాష్ట్రపతి ప్రారంభించనున్నారు.

ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టులో భాగంగా ఏపీ వ్యాప్తంగా ఇప్పటి వరకు 1,03,613 గృహాలకు కనెక్షన్లు ఇచ్చారు. 2018 మార్చి నాటికి 10 లక్షల కనెక్షన్లు ఇవ్వాలనేది లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో తొలుత ఆటంకాలు ఎదురయ్యాయి. భూగర్భంలో హైస్పీడ్ ఫైబర్ ఆప్టిక్ లైన్లు వేయడానికి రూ. 5 తరువాయి 2లో

## పాక్ ఆర్మీపై భారత సైన్యం కాల్పులు



- ముగ్గురు పాక్ సైనికులు మృతి
- పాక్ కాల్పులకు తెగబడడం సరికాదు

శ్రీనగర్: కాల్పుల విరమణ ఒప్పందాన్ని పదే పదే ఉల్లంఘిస్తూ భారత సరిహద్దు భద్రతా సిబ్బందిపై పాక్ సైనికులు కాల్పులకు తెగబడటం పరిపాటిగా మారింది. శనివారం కూడా పాక్ కాల్పులు జరపగా.. నలుగురు భారత జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. అయితే ఇందుకు భారత్ తరువాయి 2లో






# మద్య నిషేధం అమలుచేస్తా .. ఆ తర్వాతే ఓట్లు అడుగుతా



- ఆ తర్వాతే ఓట్లు అడుగుతా
- బాబు హామీలన్నీ బుట్టదాఖలే
- వైఎస్సార్ చేయూత పేరుతో వృద్ధాప్య పింఛను
- ప్రజాసంకల్పయాత్రలో వైఎస్ జగన్

అనంతపురం : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళా లోకాన్ని దారుణంగా మోసం చేశారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మండి పడ్డారు. ఆయన పాలనలో మహిళలకు రక్షణే లేకుండా పోయిందని అన్నారు. మంగళవారం 44వ రోజు ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అనంతపురం జిల్లా ధనియాని చెరువు గ్రామంలో వైఎస్ జగన్ మహిళలతో ముఖాముఖి అయ్యారు. ఈ సందర్భంగా గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీలను, వాటిని విస్మరించిన తీరును వివరించారు. ఇంకా ఆయన ఏం మాట్లాడారంటే.. మరో ఏడాదిలో ఎన్నికలు వస్తాయని, కార్యకర్తలను సన్నద్ధమవ్వాలని తరువాయి 2లో

## విశాఖ ఉత్సవ్ ఏర్పాట్లను ఆర్‌కె.బీచ్‌లో పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: ఈనెల 28వతేదీ నుండి ప్రారంభమయ్యే విశాఖ ఉత్సవ్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మంగళవారం ఆర్‌కె.బీచ్ ప్రధాన వేదిక వద్ద అధికార్లతో పర్యవేక్షించారు. ప్రధాన వేదిక వద్ద స్టేజి ఏర్పాట్లు, గ్యాలరీ ఏర్పాట్లు పరిశీలించారు.

డిసెంబర్ వారాంతంలో నిర్వహించే కార్యక్రమం కావున పర్యాటకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నందున అందుకు తగ్గ ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ అధికార్లకు సూచించారు. పార్కింగ్ సౌకర్యం, శానిటేషన్ వగైరా అంశాలను అధికార్లతో చర్చించారు. ఈ సమీక్షలో జివియంసి అడిషనల్ కమిషనర్ మూర్తి, జివియంసి చీఫ్ మెడికల్ ఆఫీసర్ హేమంత్ కుమార్, జివియంసి., సిఎస్ఇ పల్లంరాజు, పర్యాటకశాఖ ఇడి శ్రీరాములు నాయుడు పాల్గొన్నారు.

# మెరుగైన పరిశోధనలో ముందుకు సాగాలి

## వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు




సదస్సు సంచికను విడుదల చేస్తున్న వీసీ నాగేశ్వర రావు

ఆంధ్రాయూనివర్శిటీ : యువతరం మెరుగైన పరిశోధనలతో సమాజ ఉపయుక్తంగా సాగాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం ఏయూ అసెంబ్లీ మందిరంలో నిర్వహించిన 36వ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ కెమిస్ట్స్ (ఐసిసి) వార్షిక దసస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ మేధస్సు నూతనశాస్త్ర విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి సిద్దంగా ఉండాలన్నారు. సదస్సుల్లో నిపుణులు ప్రసంగాలు యువతకు నూతన మార్గనిర్దేశం చేస్తాయన్నారు.

విశిష్ఠ అతిథి ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ వైస్ చాన్సలర్ గణపతి డి యాదవ్ మాట్లాడుతూ ప్రతిభావంతులైన యువతను రసాయన శాస్త్ర అధ్యయనం పట్ల ఆకర్షితులను చేయాలని సూచించారు. రసాయన శాస్త్ర రహిత జీవనం సాధ్యం కాదన్నారు. వీరి ప్రాధాన్యతను గుర్తించి తగిన విధంగా ప్రోత్సాహం అందించడం అవసరమన్నారు. రసాయన విద్యను ప్రత్యేకంగా బోధించడం అవసరమన్నారు. విద్యార్థులను ఆచార్యులు ప్రోత్సహించడం, ప్రేరేపించడం ఎంతోఅవసరమాన్నరు. సాధారణ ప్రజలకు అర్ధమయ్యే విధానంలో రసాయన శాస్త్ర బోధన సాగాలన్నారు.

ఐసిసి అద్యక్షుడు ఆచార్య జి.సి సక్సేనా మాట్లాడుతూ యువత రసాయన శాస్త్రాన్ని తమ కెరియర్‌గా మలచుకోవడం ఎంతో అవసరమన్నారు. గత ఐదు శతాబ్దాల కాలంలో శాస్త్ర పరిశోధనలు, విజ్ఞానం ఎంతో ప్రగతి సాధించాయన్నారు. ఐదు లక్షల గ్రామాలకు తగిన త్రాగునీరు, 30 కోట్ల మంది నిరక్షరాస్యులు, కాలుష్యం వంటి సమస్యలు దేశాన్ని కుదిపేస్తున్నాయన్నారు. వీటికి యువతరం పరిష్కారం చూపే దిశగా పనిచేయాలని సూచించారు. నేడు దేశ ప్రజలకు ఆరోగ్యం, విద్యను సైతం అందించడం ఎంతో అవసరమాన్నరు. సమాజ సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు.

ఏయూ రెక్టార్ ఆచార్య కె.గాయిత్రీ దేవి మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయం విశిష్టతను, ప్రత్యేకతను వివరించారు. ఏయూ యోగా కేంద్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా సేవలు అందిస్తోందని, దీనిని సందర్శించాలని సూచించారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోద రావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఐసిసి కార్యదర్శి రాజేష్ ధాకరే, సదస్సు కన్వీనర్ ఆచార్య ఆర్.మురళీకృష్ణ ఆచార్య పి.వాణి, ఆచార్య కె.బసవయ్య, ఆచార్య వి.సిద్దయ్య తదితరులు ప్రసంగించారు. అనంతరం ఐసిసి వార్షిక అవార్డులను ప్రధానం చేశారు. సదస్సు ప్రత్యేకసంచికను వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు విడుదల చేశారు.

## పేద ప్రజలకు ఆసరాగా సిఎం సహాయ నిధి



అచ్యుతాపురం: అనారోగ్యంతో బాధ పడుతున్న పేదప్రజలు వీదిన పడుకూడదన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం సిఎమ్ సహాయ నిధి పేదప్రజలను ఆదుకుంటుందని యలమంచిలి ఎమ్ఎల్ఎ, విశాఖజిల్లా రూరల్ టిడిపి అద్యక్షులు పంచకర్ల రమేష్ బాబు అన్నారు. మంగళవారం ఎమ్ఎల్ఎ క్యాంప్ కార్యా లయంలో సిఎమ్ రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్య చికిత్స నిమిత్తం మండలంలో దొప్పెర్ల గ్రామ శివారు రాయిగరువుకు చెందిన కూండ్రపు దేవుడమ్మకు మంజూరు కాబడిన రూ॥ 2,50,000ల ఎల్.ఓ.సిని బాదితు రాలి భర్త కూండ్రపు సన్నిబాబుకు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పేద కుటుంబాలు అనారోగ్యం బారిన పడితే సిఎమ్ సహాయ నిధి ఆసరాగా ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు పల్లి వెంకటరావు, మోహన్‌రావు, వెంకట సన్యాసినాయుడు తదితరులు ఉన్నారు.

# ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు




విశాఖపట్నం : సంక్రాంతి పండుగ సందర్భంగా ఐద్వా జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యంలో మద్యం పోరాట కేంద్రమైన బుక్కా వీధిలో మంగళవారం నాడు మహిళలకు లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా నగర కార్యదర్శి ఆర్.యన్. మాధవి మాట్లాడుతూ నిరంతరం ఎన్నో పనులతో సతమతమయ్యే మహిళలకు ఆటవిడుపుగా ఈ పోటీలు ఉప యోగపడతాయని, ఐద్వా నిరంతరం మహిళల సమస్యలపై పోరాటం చేయడంతో పాటు మహిళలలో ఉన్న ప్రతిభను బయటకు తేవడానికి ఆటల పోటీలు నిర్వహిస్తుందని అన్నారు. గతంలో పండుగ అంటే బంధుమిత్రులతో ఎంతో ఉత్సాహంగా జరుపుకునేవారని, కానీ అధిక ధరలు, చాలీ చాలని వేతనాల వలన నేడు పండుగలకు ఎటువంటి ప్రత్యేకత లేకుండా పోయిందని అన్నారు. మహిళలతో సాంస్కృతిక దళాలను ఏర్పాటు చేసి కోలాటం, డప్పు, నాటికలు, పాటలలో శిక్షణనిస్తున్నామని, ఆటపాటల ద్వారా మనిషి తన శ్రమను మరచి పోతాడని, కానీ నేడు వినోదం, కళలు డబ్బులున్నవారికి తప్ప పేదవారికి అందకుండా పోయాయని, ఐద్వా నగరంలో అనేక సందర్భాలలో మహిళలకు ఆటపాటల ద్వారా చైతన్యాన్ని కలిగిస్తున్నదని, కులం, మతం, భాషా బేధాలు లేకుండా మహిళలంతా ఐద్వా కి సహకరిస్తున్నారని తెలిపారు. బుక్కా వీధిలో మహిళలు మద్యం షాపుకు వ్యతిరేకంగా సంఘటితమైనారని మహిళలపై పెరుగుతున్న తిరోగమన భావాలకు వ్యతిరేకంగా మహిళలంతా అదే పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. జగదాంబ జోన్ కార్యదర్శి ఆర్. వరలక్ష్మి, నగర కమిటీ సభ్యురాలు యమ్. అన్నపూర్ణ ఈ పోటీలకు నాయకత్వం వహించారు. ఈ పోటీలలో విజేతలైన గౌసియా, డి. అన్నపూర్ణ, ఎల్మాజీ, బంగారులక్ష్మి, గంగ లకు బహుమతులు ఇవ్వడం జరిగింది.

## పెదనాయుడుపాలెం 14నెం.డిపోలో చంద్రన్న కానుకలు పంపిణీ



ఉచితంగా ఇస్తున్న చంద్రన్న కానుకలు

సబ్బవరం: పెదనాయుడుపాలెం గ్రామంలో 14 నెం డిపోలో చంద్రన్న ఉచిత కానుకలు 808 మంది లబ్ధిదారులకు ఉచితంగా వార్డు మెంబర్లు పోతల కనకరాజు, సబ్బవరపు సత్యన్నారాయణ (బుచ్చి) ఎన్టీఆర్ కమిటీ ఆధ్వర్యంలో బెల్లం అరకేజీ, శెనగపప్పు అరకేజీ, గోధుమపిండి ఒక కేజి, కందిపప్పు అరకేజి, పామాయిల్ అరకేజి, నెయ్యి వంద గ్రాములు మంగళవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. క్రిస్మస్ సంక్రాంతి కానుకలు ఉచితంగా ప్రజలందరికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సంక్రాంతి నుండి పంచదార అరకేజి ఇవ్వడం జరుగుతుందని దీనిని ఉపయోగించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి దేముడుబాబు, పోతల వెంకట రమణ, గ్రామ పెద్దలు డీలర్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రసాదరావుకు పురస్కారం



గాజువాక: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రిస్టమస్ వేడుకల్లో జీవీయంసీ 59వ వార్డుకి చెందిన ఎల్.వరప్రసాద్‌రావు సాహిత్య విభా గంలో అవార్డు అందుకున్నారు. రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ సంక్షేమం విభాగం ఆధ్వర్యంలో ప్రతీ ఏడాది వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రధానం చేసే అవార్డుల్లో భాగంగా ప్రసాద్‌కు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ అవార్డు ను అంద జేశారు. నాతయ్యపాలెం ఏసుక్రీస్తు సత్సంగ్ ధ్యానమందిరం వ్యవస్థాపక అధ్యక్షులుగా వ్యవహ రిస్తున్న ప్రసాదరావును మంగళవారం రచయితలు సుంకర చలపతిరావు, తుంపాల శ్రీరామ మూర్తి, చలపాక భాస్కరరావు, మల్కాపురం గ్రంధాలయ అధికారి అజయ్ కుమార్ తదితరులు ప్రసాదరావును కలిసి అభినందనలను తెలిపారు.

## వైభవంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు



కశింకోట: మండలంలోని కశింకోట గ్రామంలో గవరపేట పెదగుమ్మంవీధిలో శారదానది ఒడ్డున గల శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి పంచమ కళ్యాణ వేడుకలు ఈ నెల 27 నుంచి 29 వరకు జరగన్నుట్లు నిర్వాహ్యాకులు భీశెట్టి దుర్గానాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఉదయం 5గంటలకు సుప్రభాతసేవ, 8గంటలకు పెండ్లిరాట వేయుట,6 గంటలకు భజన కార్యక్రమం వుంటుంది. 28 వ తేదీ ఉదయం 5గంటల నుంచి శ్రీషిరిడిసాయిబాబాకు సుప్రభాతసేవ, క్షీరాభిషేకములు, అలంకరణ, ప్రత్యేకపూజలు సాయంత్రం 6గంటలనుంచి సత్యసాయి భజన మండలి వారిచే భజన కార్యక్రమం ఉంటుంది. 29న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటలనుంచి ఉత్తరద్వారదర్శనం, క్షీరాభిషేకములు, అలంకరణలు, సహస్ర నామార్చనలు, ప్రత్యేక పూజలు. 9గంటలనుంచి ఉత్సవ విగ్రహాలతో గ్రామ పురవీధుల గుండా సాంస్కృతిక కార్యక్రమాలతో మేళతాళాలతో ఊరేగింపు వుంటుంది.11 గంటలనుంచి అచ్చుతాపురం సుందర్‌ఎల్లాయిస్ లిమిటెడ్, డైరెక్టర్ కె.వెంకటేశ్వర రావు మాధవీలత దంపతులచే శ్రీవారి కళ్యాణమహెత్సవం అనంతరం భారీ అన్నసంతర్పణ ,మధ్యాహ్నం 3 గంటలనుంచి కోలాటాలు, సాయంత్రం 7 గంటలంనుంచి ఆలయ ఆవరణలో అనకాపల్లి పట్టణ ప్రముఖ వైద్యదంపతులు కె.విష్ణుమూర్తి, కెవి సత్యవతి దంపతులచే శ్రీ వివేకానంధ ఛారిటబుల్ ట్రస్ట్ భక్తబృందం ఆధ్వర్యంలో అన్నమయ్య గాత్ర కచేరి కార్యక్రమం వుంటుందని చెప్పారు. రాత్రి 8గంటలనుంచి శారదానదిపై విద్యుత్‌దీపాలంకరణతో, బాణాసంచా ప్రదర్శనతో శ్రీ వారి తెప్పోత్సవ కార్యక్రమం, ఉంజల్ సేవ, పవళింపుసేవ, పుష్పాంజలి కార్కక్రమమలు జరుగును .ఆలయ ప్రధాన అర్చకులు . పురోహితులు,వాస్తు,జ్యోతిష,శాస్త్రపండితులు,దేవి ఉపాసకులు ఇప్పిలి సూర్యపద్మనాభశర్మ పర్యవేక్షణలో ఈ కార్యక్రమములు జరుగునని శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీశారదాగణపతిరామాలయ కమిటీ చైర్మన్ భీశెట్టి దుర్గానాగేశ్వరరావు తెలిపారు. కావున ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

సునామీ మరలా రాకుండా

# ఆర్‌కెబీచ్‌లో గంగమ్మతల్లికి పాలాభిషేకం



విశాఖపట్నం : జాలారిపేట గ్రామంలో మంగళవారం సునామి మరలా రాకుండా గంగమ్మ తల్లి కరుణించాలని, కాపాడాలని గ్రామపెద్దల ఆధ్వర్యంలో బీచ్‌లో పాలాభిషేకం ప్రజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరైనారు. గ్రామపెద్దలు పిలుపు మేరకు హాజరై పాలాభిషేకం కార్య క్రమంలో పాల్గొన్నారు. గంగమ్మతల్లికి పూజ నిర్వ హించి పసుపు, కుంకుమ సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో పేర్ల విజయ చంద్ర, కెఆర్.పాత్రుడు, మొల్లి అప్పా రావు, నీలరెడ్డి దాసరాజు, గురుమూర్తి, మూర్తి యాదవ్, అచ్యుత రావు, నొడగల రామ్మో హన్, వాసుపల్లి శ్రీను, గ్రామపెద్దలు పరసన్న, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.





# స్వచ్ఛ ర్యాంకింగ్ సర్టిఫికెట్ల ప్రధానం

కంచరపాలెం : జివిఎంసి జోన్ -4 పరిది లో ఉన్న హాస్పటల్స్ , స్కూలు , హోటల్స్ లు నిర్వహిస్తున్న పలువురికి స్వచ్ఛ ర్యంకింగ్ సర్టీపేకెట్లు జివిఎంసి జోన్ -4 కమిషనరు ఎస్ .రమణమూర్తి మంగళవారం ఉదయం జోనల్ కార్యలయంలో నిర్వాహకులకు అందజేశారు.

మొత్తం 237 మందికి సర్టిపికెట్లు అందజేయటం జరిగిందని అందులో 151 స్కూలు లకు , 33 హాస్పత్రిలకు , 53 టల్ నిర్వాహకులకు అందించామన్నారు . జివిఎంసి నిర్వహించిన ర్యంకింగ్ సర్వేలో మూడు క్యాటగిరి పద్దతిలో సర్వే చేపట్టామని అన్నారు . నగరంలో వివిద వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్థులు మొదటి గ్రేడ్ సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు . కార్యక్రమంలో జివిఎంసి జోన్ -4 సహయక వైద్యాధికారి మురళీ మోహన్ , రెవిన్యూ అధికారిని రాజ్యలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

## 92 వ వ్యవస్థాపక దినోత్సవం

అనకాపల్లి : సిపిఐ పార్టీ 92వ వవ్యస్తాపకదినోత్సవాలు ఘనంగా జరిగాయిపార్టీ జెండా ను సీనియర్ నాయకులు రెడ్డి రంగారావు గారు ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో జిల్లా నాయకులు వై .ఎన్ .భద్రం ,మాట్లాడారు ఈ కార్యక్రమంలో నాయకులు తాకాశి వెంకటేశ్వరరావు ,శ్రీరామదాసు .అబ్బులు ,కోరిబిల్లి .శంకరరావు ,చిన్ని ,ప్రసాద్ ,అంబికేశ్వర రావు , ఎఐటియుసిజిల్లా కార్యదర్శి కోన .లక్ష్మణ ,నాయకులు నూక రాజు ,కన్న బాబు ,అప్పారావు ,నర్సింగరావు ,రాజు ,సూరి బాబు ,అర్జున రావు తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# ఇళ్ల స్థలాలు ఇప్పించాలని వినతి

సబ్బవరం: అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు సబ్బవరం మోటార్, వెల్డింగ్ వర్కర్స్, కార్యకర్తలు ఇట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎంపీ నివాసములో కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో తమకు ఇండ్ల స్థలాలు ఇప్పించాలని, మోటారు గ్యారేజి ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కృష్ణ, రాము దేముడు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీని కలిసిన మోటార్ వెల్డింగ్ వర్కర్సు

# ఘనంగా సిపిఐ 92వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



గాజువాక: సి.పి.ఐ 92వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు గాజువాకలో ఘనంగా నిర్వహించారు. సి.పి.ఐ శ్రేణుల అద్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఈ వేడుకలలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి ఎ.జె.స్టాలిన్ పతాకావిష్కరణ చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక అసమానతలులేని స్థాపనే సి.పి.ఐ లక్ష్యంఅని అన్నారు. పేద ప్రజల హక్కుల కోసం సి.పి.ఐ నిరంతరం పోరాడుతుందన్నారు. 9దశాబ్దాలుగా కార్మిక, కర్షక, సంఘటిత, అసంఘిటితరంగ కార్మికుల హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి సి.పి.ఐ చేస్తున్న పోరాటాన్ని మరువ కూడదని అన్నారు. కొత్తగాజువాక, పాతగాజువాక, చినగంట్యాడ ప్రాంతాలలో సి.పి.ఐ నేతలు సి.పి.ఐ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ నగర నాయకులు టి.సాంబమూర్తి, పోలారావు, అప్పారి విష్ణుమూర్తి, ప్రకాష్, ఎం.ఎస్. అప్పారావు సి.పి.ఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 24 వారాలకే పుట్టిన అద్భుత శిశువు



విశాఖపట్నం : అద్బుతాలపై ప్రజల నమ్మకం నెమ్మదిగా క్షీణిస్తున్న సమయంలో శ్రీమతి నాగలక్ష్మి తన అనుభవాలనుమనతో పంచుకున్నారు. తన గర్భస్త శిశువు విషయంలో ఆమె పీడకల నిజమైంది. ఐవీఎఫ్ పద్ధతిలో గరాృ దాల్చిన ఆమె కేవలం 24 వారాలకే పండంటి బిడ్డకు జన్మనిచ్చింది ఆమె గర్భం లోపల పొరలో చీలిక ఏర్పడటంతో గరాృన్ని కొనసాగించలేని పరిస్థితి ఉత్పన్నమైంది. అదీగాక శిశు మరణాల గణాంకాలు కూడా ఆమె శిశు వుకు ప్రతికూలంగానే ఉన్నాయి. ఈనేపథ్యంలో ఆమె తన పసికందు రక్షణ కోసం మైక్యూర్ ఆస్పత్రిలోని డాక్టర్ సాయి సునీల్ కిశోర్‌ను సంప్రదించాలని సూచించారు. అయితే పాశ్చాత్య ప్రమాణాల ప్రకారం 22-24 వారాలకే పురుడు పోసుకున్న శిశువు బతికే అవకాశాలు అత్యల్పంగా ఉంటాయి. 650 గ్రాముల తక్కువ బరువుతో పూర్తిగా సంక్లిష్టమైన పరిస్థితిలో ఉన్న ఆ శిశువును ఆస్పత్రి రవాణా సిబ్బంది వైజాగ్‌లోని ఐవీఎఫ్ కేంద్రం నుంచి భద్రంగా తరలించారు. ఆ పసికందు ఊపిరి తిత్తులతోపాటు ఇతర కీలక అవయవాలు సక్రమంగా పనిచేయడంలేదు.దీంతోపాటు శిశువు పురోగతి కోసం సున్నితమైన సంరక్షణ తీసుకున్నారు. అన్ని రకాల ఆటంకాలను ఎదుర్కొని ఆ పసికందు బతికింది. మంచి వైద్యంతో ఎన్నో ప్రతిబంధకాలను దాటుకొని ప్రాణాన్ని నిలబెట్టుకున్న ఆ బిడ్డ .. ఆ కుటుంబ సభ్యులకు నిజంగానే ఒక అదుతేమైంది. డాక్టర్ సాయి సునీల్ వద్దకు రావడానికి ముందు తాను వేరే ఇద్దరు వైద్యులను సంప్రదించి నిరుత్సాహ పడినట్లు నాగలక్ష్మి చెప్పారు. అటువంటి తీవ్రమైన కేసులో వారి ఆవేదన వినడానికి ఆసక్తి చూపలేదన్నారు. వైద్యుడి నిరంతర భరోసా , సానుకూలత, క్లినికల్ చికిత్స వల్లనే ఇది సాధ్యమైందని ఆమె విశ్వసిస్తున్నారు. సంక్లిష్టమైన రెండు నెలల్లో తమ ఆశలను బతికించారని చెబుతున్నారు. ఇప్పుడు ఆమె తన బిడ్డతో ఎంతో సంతోషంగా ఉన్నారు.

## పోరాట చరితలే స్ఫూర్తిప్రదాయకం...

# -ఘనంగా భారత కమ్యూనిస్టు పార్టీ 93వ ఆవిర్భావ దినోత్సవం

చోడవరం : ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటాలు, ఆత్మ త్యాగాలు చేసిన ప్రజాపోరాటాల అమరుల జీవిత చరితలే స్ఫూర్తిప్రదాయకమని భారత కమ్యూనిష్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు అన్నారు. సి.పి.ఐ 93వ ఆవిర్బావ దినోత్సవం సందర్బంగా మండల కార్యదర్శి నేమాల హరి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద జరిపిన వేడుకల్లో రెడ్డిపల్లి పాల్గొన్నారు. సి.పి.ఐ. మండల సీనియర్ నాయకులు రొంగలి ముత్యాలనాయుడు, చోడవరం కళాసీ సంఘ అధ్యక్షుడు కిల్లి లక్ష్మయ్యలు పార్టీ జెండాను ఆవిష్కరించారు.

అనంతరం ప్రజా పోరాటాల్లో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా సి.పి.ఐ. అనుబంధ ప్రజా సంఘాలను ఉద్దేశించి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని మంట గలుపుతూ ప్రజా వ్యతిరేఖ విధానాలు అవలంబిస్తున్న బూర్జువా రాజకీయ పార్టీలకు స్వస్తి పలకాలన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న కమ్యూనిష్టు పార్టీలకు ప్రజలు అండగా నిలవా లన్నారు. తీవ్రనీతి కుంభ కోణాలు, ప్రజా ధనాన్ని దుర్వి నియోగం చేస్తూ, స్వార్ధపూరిత కుట్రలతో ఎన్నికల ముందు మాయమాటలు చెప్పే మోస గాళ్లకు బుద్ది చెప్పాలన్నారు. ఎన్నికల్లో బూర్జువా రాజకీయ పార్టీలు అందించే మద్యం, మాంసాలకు, ప్రలోభాలకు లోను కాకూడదని, అవినీతి రాజకీయ నాయకులను ఎన్నాళ్లు ప్రజలు తమ భుజా లపై మోస్తారని ప్రశ్నిం చారు. ఈ కార్యక్రమంలో ఎ.ఐ.టి.యు.సి. జిల్లా ఉపాధ్యక్షుడు కామిరెడ్డి సత్యనారాయణ, పెయింటర్ల సంఘ అధ్యక్షుడు నేమాల నర్సింగరావు, కార్పెంటర్ల సంఘ ప్రతినిధి ద్వారపూడి నాగేశ్వరరావు, తోపుడు బళ్ల కార్మిక సంఘ నాయకులు బండారి అర్జునరావు, ఆబోతుల శ్రీను తదితర ప్రజా సంఘాల వారు పాల్గొన్నారు.



# అక్రమ చేపల చెరువులను అరికట్టాలని ధర్నా

దేవరాపల్లి : మండలంలోని కలిగొట్ల గ్రామంలో అక్రమ చేపల చెరువులను వెంటనే అరికట్టాలని ,జీవో నెంబరు 7 ,15 ను ఉల్లంగిస్తున్న ఆధికారులు ,చేపల చెరువుల యజమానులపై చర్యలు తీసుకొవాలని డిమాండు చేస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం అధ్వర్యంలో మంగళవారం బాధిత రైతులు ధర్నా చేపట్టారు .ఈ సందర్బంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి .వెంకన్న మాట్లడుతూ మండలంలోని కలిగొట్ల తో పాటు దేవరాపల్లి ,చేన్నుపాలం ,కొత్తపెంట ,తారువ ,మారేపల్లి ,ఎం .అలమండ గ్రామాల్లో పంట పొలాలమధ్య రొయ్యల ,చేపల చెరువులు తవ్వకాలు చేపట్ట డం వలన పంటలు నాశనమై పోతున్నాయని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యావహారిచూస్తున్న అధికారులపై చర్యలు తీసుకొవాలని డిమాండు చేశారు .అనంతరం తహశీల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సి హెచ్ .రాజు ,కేవీపీస్ జిల్లా నాయకులు కె .అప్పారావు ,వై .పైడితల్లి బాబు ,జె .సుబ్బా లక్ష్మి ,సీతారాం తదితరులు పాల్గొన్నారు .

# ప్రతీ పేదవాడి గుండెల్లో ఎర్రజెండా

నర్సీపట్నం : నర్సీపట్నం పెదబొడ్డేపల్లి మరిడితలిల& కాలనీలో సిపిఐ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వ హించారు. శాఖ సెక్రటరీ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శివలంక కొండలరావు మాట్లాడుతూ ప్రతీ పేదవాడు ఉండటానికి ఇళు, దున్నటానికి భూమి, తాగడానికి మంచినీరు వైద్యం, విద్యా అన్నిటి గురించి పోరాటం చేసి హక్కులు సాధించడం జరిగిం దన్నారు. పార్టీ పుట్టి ఇప్పటికి 92 సంవత్సరాలు అయిందన్నారు. ప్రతీ పేదవాడి గుండెల్లో ఎర్రజెండా ఉంటుందన్నారు. నర్సీపట్నం పట్టణ కార్యదర్శి రుత్తల పెదబుజ్జి మాట్లాడుతూ రాష్ట్రంలో పలు గ్రామాల్లో ఈ వేడుకలు నిర్వహి స్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తున్నామన్నారు. సిపిఐ ప్రజల సమస్య లపై పోరాడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో రామాయమ్మ, సూర్యవతి, ఈశ్వరమ్మ, చందు, బుజ్జి, కార్యకర్తలు పాల్గొన్నారు.



సిపిఐ జెండాను ఎగురవేస్తున్న దృశ్యం



గ్రేటర్ విశాఖ 25వవార్డులో లక్ష్మీటాకీస్ ఎంవిడిఎం పాఠశాల ఎదురుగా మంగళవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన పేదలందరికి ప్రభుత్వం గూడు అందించడానికి సిద్దంగా వుందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చారామురెడ్డి, సాయి బలరాం, కొల్లి సింహాచలం, దానేష్ తదితరులు పాల్గొన్నారు.

# మూడవ రోజుకి చేరిన నిరాహార దీక్షలు

అనకాపల్లి : అనకాపల్లి మండలం మూల పేట గ్రామం బాధితుల సంఘం నిరాహారదీక్షలు 3రోజులు కు చేరింది ,అనకాపల్లి పీలా .గోవింద సత్యనారాయణ కలుగు చేసికొని సమస్య ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా నాయకులు వై .ఎన్ .భద్రం ,రైతు సంఘం నాయకులు కర్రి.సూర్యనారాయణ ,కోరిబిల్లి .శంకరరావు ,ఎఐటియుసి జిల్లా కార్యదర్శి .కోన .లక్ష్మణ ,నిమ్మకాయ ల నరసింహ మూర్తి ,బాధితులు పి.రాజు ,బి .రమణ , అల్జేందర్,నూక రాజు , ఈశ్వరరావు ,రామరావు ,నూక సత్య రాజు , అప్పలరాజు ,శ్రీను ,అనకాపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జోన్ అటల పోటీలు ప్రారంభం

పరవాడ : జీవిఎంసీ 56వార్డు పరిది లంకెలపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జోన్ -2 ఆటలపోటీలను రాష్ట్ర విద్యాశాఖమంత్రి గంటా శ్రీనువాసరావు, జిల్లాపరిషత్ చైర్ పర్సన్ లాలం భవాని ,పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి తో కలిసి ప్రారంభించారు జిల్లా స్కూల్స్ పెడరేషన్ ఆథ్వర్యంలో పార్మాసిటి లారస్ ల్యాబ్స్ సౌజన్యంతో ఐదు రోజులపాటు జరిగే ఈ పోటీల్లో పరవాడ, గాజువాక, పెదగంట్యాడ,మండలలో ఉన్న పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు,వీటితో పాటు కొత్త గా నిర్మించిన ఆదనపు భవనాలను మంత్రి గంటా జిల్లాపరిషత్ చైర్ పర్సన్ లాలంభవాని,స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్బంగా మంత్రి గంటా మాట్లాడుతూ చదువు తో క్రీడల్లో కూడ విద్యార్థ లురాణించాలన్నారు, తరువాత ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్ల రాణించి ప్రపంచము లో బారతదేశం ను క్రీడల్లో ప్రధమస్థానం ఉంచాలన్నారు,లారస్ ల్యాబ్ సేవలను పలువురు వక్తలుకొనియాడారు. లారస్ ల్యాబ్ సిఈఓ చావసత్యనారయణ, లారస్ వైస్ చైర్మన్ నరిశింహరావు తదితరులు పాల్గొన్నారు.



దొండపర్తి శ్రీసూర్య జంక్షన్ వద్ద పరదేశమ్మ ఆలయం వద్ద 15, 31, 44వవార్డులలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో 15వవార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, కోటేశ్వరరెడ్డి, జివియంసి అధికారులు, జన్మభూమి కమిటీ వారు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో నిరంతర నీటిసరఫరాకు ప్రయత్నాలు

- తోటపల్లి నీటిని కూడా తాగునీటి అవసరాలకు వినియోగిస్తాం
- సౌరశక్తి వినియోగంలో ఆదర్శంగా విజయనగరం మునిసిపాలిటీ : కేంద్ర మంత్రి పి.అశోక్ గజపతిరాజు
- పట్టణానికి తాగునీటి సరఫరాకోసం రూ.23.81 కోట్లతో ప్రాజెక్టుకు శ్రీకారం
- శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు



విజయనగరం : విజయనగరం పట్టణానికి రోజంతా తాగునీటి సరఫరా చేసే దిశగా అవసరమైన చర్యలు చేపడుతున్నట్టు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి పి.అశోక్ గజపతిరాజు చెప్పారు. చంపావతి నీటితో పాటు తోటపల్లి ప్రాజెక్టు నుండి పంటలకు సరఫరా చేయని కాలంలో నీటిని కొంతమేరకు తరలించి పట్టణ తాగునీటి అవసరాలను తీర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ అమ ృత్ పథకంలో భాగంగా పట్టణంలో తాగునీటి సరఫరా పెంచేందుకు ఉద్దేశించి రూ.23.81 కోట్లతో చేపట్టిన రెండో దశ ప్రాజెక్టుకు కేంద్ర మంత్రి మంగళవారం నెల్లిమర్ల వద్ద గల మునిసిపల్ పంప్‌హౌస్‌లో జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ శోభాస్వాతిరాణి, శాసనసభ్యులు మీసాల గీత, పతివాడ నారాయణస్వామి నాయుడు, మునిసిపల్ చైర్‌పర్సన్ ప్రసాదుల రామక ృష? తదితరులతో కలసి శంకుస్థాపన చేశారు. నెల్లిమర్ల, రామతీర్థం ప్రధాన వాటర్‌వర్క్స్ వద్ద చంపావతి నదిలో ఇన్‌ఫిల్ట్రేషన్ బావులను తవ్వి తాగునీటిని సరఫరా చేసే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును ముంబైకి చెందిన హ్యూమ్ పైప్ కంపెనీ లిమిటెడ్‌కు అప్పగించారు. వచ్చే ఏడాది డిశంబరు 7 నాటికి పనులు పూర్తిచేసే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందరోంగా కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ నీటిని సంరక్షించే బాధ్యత, ఆ నీటిని సక్రమంగా వినియోగించే బాధ్యత ప్రతి పౌరుడిపై వుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీటి వృథాను అరికట్టాల్సి వుందన్నారు. తాగునీటి సరఫరాకోసం పెద్ద ప్రాజెక్టులు చేపడితే ఆ భారాన్ని భరించే శక్తి మునిసిపాలిటీకి లేదన్నారు. అందుబాటులో ఉన్న నీటిని వినియోగించలేకపోయినా, తగినంత నీరు లేకుండా ప్రాజెక్టులు నిర్మించడం కూడా మూర?త్వం అవుతుందన్నారు. పోలవరం ప్రాజెక్టు నుండి గ్రావిటీ ద్వారా ఈ ప్రాంతానికి నీటిని తీసుకువచ్చేందుకు ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేశామన్నారు.

విజయనగరం మునిసిపాలిటీకి కేంద్ర మంత్రి ప్రశంసలు

సౌరశక్తి వినియోగం ద్వారా విద్యుత్‌పై చేసే ఖర్చును ఆదా చేయడంతో పాటు కాలుష్య నియంత్రణకు క ృషిచేస్తూ రాష్ట్రంలో ఇతర పురపాలక సంఘాలకు విజయనగరం ఆదర్శంగా నిలుస్తోందని కేంద్ర మంత్రి పి.అశోక్ గజపతిరాజు ప్రశంసించారు. పట్టణంలో రూ.50 లక్షల వ్యయంతో ఆధునీకరించిన గాంధీపార్కును ప్రారంభించిన అనంతరం కేంద్ర మంత్రి మునిసిపల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఒక మెగావాట్ సామర్థ్యంతో సౌరవిద్యుత్ ప్లాంటును ఏర్పాటుచేసి విద్యుత్‌పై చేసే ఖర్చులో మూడో వంతు ఆదా చేస్తోందని, యీ నిధులను పట్టణంలో పౌరులకు సౌకర్యాల కల్పనకు వినియోగించే అవకాశం ఏర్పడుతుందన్నారు. తన ఎం.పి. నిధుల నుండి పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని మూడు పురపాలక సంఘాలకు రూ.10 లక్షల వంతున కేటాయించగా, విజయనగరం మునిసిపాలిటీ సౌరవిద్యుత్ ప్లాంటు కోసం యీ నిధులను వినియోగించి సద్వినియోగం చేసిందన్నారు. సంవత్సరానికి వెయ్యి టన్నుల కార్బన్‌డై ఆక్సైడ్‌ను వాతావరణంలోకి విడుదల కాకుండా నిలువరించి పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. రాష్ట్రంలో నియోజకవర్గాల పెంపుదలపై విభజన చట్టంలోనే పేర్కొనడం జరిగిందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

భోగాపురం అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుకు సంబంధించి కేవలం ప్రయాణీకుల రవాణాకోసం విమానాశ్రయం మాత్రమే నిర్మించడం వల్ల పెద్దగా ప్రయోజనం వుండదని, విమానాల నిర్వహణ, మరమ్మత్తుల కేంద్రం, విమానాల ద్వారా సరుకు రవాణాకు అనుగుణంగా భోగాపురం ఎయిర్‌పోర్టును నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం దుబాయ్, సింగపూర్, శ్రీలంకల్లో మాత్రమే విమానాల మరమ్మత్తు, నిర్వహణ సదుపాయాలు ఉన్నాయన్నారు. ఈ కేంద్రాల వల్ల 715 మిలియన్ డాలర్ల ఆదాయం ఆయా దేశాలకు వెళ్తోందని, ఇక్కడ ఆ సౌకర్యాలు కల్పిస్తే ఇందులో కొంత భాగం మనకు రావడంతో పాటు, సరకు రవాణా వల్ల ఇక్కడ ఉపాధి, ఉద్యోగావకాశాలు కూడా పెరుగుతాయన్నారు. వ్యవసాయోత్పత్తుల రవాణాకు అవకాశాలు వుంటే గ్రామీణ ప్రాంత వాసుల ఆదాయం పెరిగే అవకాశం వుంటుందన్నారు. పట్టణంలో రోడ్ల విస్తరణ వల్ల పట్టణం అభివ ృద్ధి చెందేందుకు అవకాశాలు పెరుగుతాయన్నారు. పట్టణ అభివృద్ధిని ద ృష్టిలో ఉంచుకొనే రోడ్ల విస్తరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

ఈ సందరోంగా కేంద్ర మంత్రి పట్టణంలో చేపట్టాల్సిన అభివ ృద్ధి పనులపై ఎం.ఎల్.ఏ. మీసాల గీత, మునిసిపల్ చైర్‌పర్సన్ ప్రసాదుల రామకృష్ణ, మునిసిపల్ కౌన్సిలర్‌లు తదితరులతో చర్చించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్, మహంతి చిన్నంనాయుడు, ఐ.వి.పి.రాజు, ప్రజారోగ్య ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఇ. శ్రీనివాస్, ఇ.ఇ. గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి మోహనరంగా వర్ధంతి

నర్సీపట్నం : వంగవీటి మోహన్ రంగా 29వ వర్ధంతి వేడుకలు రామారావుపేటలో ఘనంగా నిర్వహించారు. రామారావుపేట యూత్, పెద్దలు కోనేటి రామకృష్ణ, పసుపు లేటి చంటి, ముత్యాల రమేష్, ముత్యాల మోహన్‌ల ఆధ్వర్యంలో ఆయన విగ్రహా నికి పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

2018 డైరీలు, క్యాలెండర్లు హోల్‌సేల్
భారతీయ స్టేషనరీ & బుక్ సెంటర్
పూర్ణామార్కెట్ కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338, 2561749, 2781865

**IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
Gr.& 1st Floor, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens,
Visakhapatnam-530 020.

NOTICE UNDER SECTION 17 OF SECURITIZATION ACT R/W PROVISIONS OF THE DEBTS RECOVERY TRIBUNAL ACT AND THE DEBTS RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES, 1993 AS AMENED FROM TIME TO TIME

Between: S.A. No.397 OF 2017

Velagala Yogita Reddy,
D/o. Sri.Velagala Vijay Kumar Reddy,
Door No.16-11-509, Flat No.105, Sailaja Emarald,
Dilsukh Nagar, Hyderabad. ...Applicant

And:
1. Authorised Officer, Canara Bank, ARM Branch, 3-5-879, Circle Office Building, 2nd Floor, Opp:Old MLA Quarters, Himayath Nagar, Hyderabad - 500 029
2. Sri.Nunna Veera Venkata Narasimha Murthy, S/o.N.Lakshmana Swamy, Sri Soudha, Door No.46-15-30, Danvayeepeta, Rajahmundry, East Godavari District-533 101.
3. Sri. Veerapaneni Venkateswara Rao, Door No.13-68, Yadav Nagar, Malkajgiri, Hyderabad, Rangareddy District.
4. Sri. Maddipoti Satyanarayana Chowdary, Door No.4-63, Bommuru Village, Rajahmundry Rural, East Godavari District.
5. Showbhagya Projects Pvt., Ltd., Rep.by its Managing Director, Sri.Chinnam Naga Venu Venkata Satyanarayana Reddy, Residing at Door No.8-336-Showbhagya Nilayam, Ravulapalem, East Godavari District. ...Respondents

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

An application under Section 17(1) of the Securitization & Reconstruction of Financial Assets & Enforcement of Security interest Act, 2002 has been filed before this Tribunal (A copy of application is enclosed).

Show cause as to why the relief prayed for should not be granted. You are required to file reply, if any, in your defence in the paper book form in two complete sets and produce all the documents and affidavit in your support in the Tribunal personally or through your duly authorized agent or legal practitioner and appear before **this Tribunal on 02-01-2017 At 10.30 A.M.** failing which the application shall be heard and decided in your absence. You are further directed to supply advance copy of the reply to the SA to the Counsel for the Applicant.
Given under my hand and the seal of this Tribunal on this 20th day of Dec 2017.

By Order of Tribunal
Registrar,
DRT, Visakhapatnam.

# రత్నగిరిపై వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో వచ్చే శుక్రవారం అనగా 29 వ తేదీన జరిగే వైకుంఠ ఏకాదశి పర్వదినంను పురస్కరించుకుని ఏర్పాట్లను ప్రారంభించారు. అన్నవరం దేవస్థానం స్వామివారి సన్నిధిలో నిర్వహించే అత్యంత ముఖ్యమైన వేడుకల్లో వైకుంఠ ఏకాదశి మహాపర్వదినంను నిర్వహిస్తారు. దేవస్థానం ఇఓ ఎం.జితేంద్ర,ఛైర్మన్ ఐవి రోహిత్‌ల ఆధ్వర్యంలో మహా పర్వదినానికి స్వామివారిని ఉత్తర ద్వార దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లను శరవేగంగా చేపడుతున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారి ప్రధానాలయంలో వేకువజామున 4 గంటల నుండి స్వామివారికి విశేష పూజలు నిర్వహిస్తారు. స్వామివారిని దర్శించే భక్తులకు ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉత్తర ద్వార దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు దేవస్థానం అధికారులు వెల్లడించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవస్థానాన్ని పలురకాల పుష్పాలు, పత్రులతో సుందరంగా అలంకరణ చేసే పనులను సిబ్బంది చేపట్టారు.కావున ఆరోజు భక్తులు అధిగ సంఖ్యలో శ్రీ స్వామివార్ని దర్శిస్తారని ఆలయ అధికారులు చెప్పుచున్నారు.

# పుదుచ్చేరి రుణవడ్డీని మాఫీ చేయాలి

- పిహెచ్‌సిలలో హెూమియోపతి వైద్యం ఏర్పాటు

- కేంద్ర మంత్రులతో సీఎం నారాయణ స్వామి : మంత్రి మల్లాడి కృష్ణారావు భేటీ





యానాం : కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి ప్రభుత్వం కేంద్రం నుంచి తీసుకున్న రుణానికి సంబంధించి వడ్డీని మాఫీ చేయాలని పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి. నారాయణ స్వామి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావులు కోరారు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీతో బేటీ అయ్యారు. గత ప్రభుత్వంలో తీసుకున్న రుణానికి సంబంధించి ఏటా రూ. 150 కోట్ల మేర వడ్డీ చెల్లించాల్సి వస్తుంది. ముఖ్యంగా ఉద్యోగులకు 7వ వేతనం సంఘం అమలు చేసినప్పటికీ బకాయి నిధులు ఇవ్వకపోవడం, తగిన గ్రాంట్లు మంజూరు చేయకపోవడంతో ఆ భారానిన రాష్ట్రప్రభుత్వం భరించిందని, ఇందుకు గాను గత 10 సంవత్సరాల క్రితమే పుదుచ్చేరి ప్రభుత్వం కేంద్ర ం నుంచి తీసుకున్న అప్పునకు సంబంధించి వడ్డీని రిబేటు చేయాలని కోరడం జరిగింది. అదే విధంగా ఏళ్ల తరబడి పెండింగ్‌లో వున్న ప్రాజెక్ట్ పనులకు సంబంధించి వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరారు. అనంతరం మంత్రి మల్లాడి ఆయుష్ శాఖ కార్యదర్శి వేద్ రాజేష్ కొటేచాతో బేటీ అయ్యారు. పుదుచ్చేరి రాష్ట్రంలో ఉన్న 42 ప్రైమరీ హెల్త్ సెంటర్‌లలో హెూమియో పతి వైద్యం కూడా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. వీటిలో అందుబాటులో హెూమియోపతి వైద్యులు, సిబ్బందిని ఏర్పాటుకు త్వరలోనే ఉత్తర్వులు మంజూరు కానున్నట్లు కార్యదర్శి చెప్పడం జరిగిందని మల్లాడి అన్నారు. అతి త్వరలోనే ఆయుష్ ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి కేంద్రం ఉత్తర్వులు జారీ చేస నిధులు కూడా కేటాయించే అవకాశం ఉన్నట్లు మల్లాడి తెలిపారు. రెండు రోజుల పర్యటన ముగించుకుని అనంతరం మంత్రి మల్లాడి బుధవారం కోనసీమలోని అంబాజీపేటలో జరిగే బీసీ మహాసభకు హాజరుకానున్నట్లు తెలిపారు.

# ఘనంగా రంగా 29వ వర్ధంతి



రావులపాలెం : మండలంలో కాపు ఉద్యమ నేత, ప్రజా బాంధవుడు కీ॥శే॥ వంగవీటి మోహన రంగా 29 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మంగళవారం రంగా వర్ధంతిని పురస్కరించుకొని రావులపాలెం, ఈతకోట, గోపాలపురం, పొడగట్లపల్లి, దేవరపల్లి, వెదిరేశ్వరం, లక్ష్మీపోలవరం, కేతరాజుపల్లి, ముమ్మిడివరప్పాడు గ్రామాల్లో అభిమానులు, రంగా మిత్ర మండలి నాయకులు వర్ధంతి వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నందం వీర వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ దివంగత నేత కాపు సామాజిక వర్గానికే కాకుండా బడుగు బలహీన వర్గాలకు వెన్నంటి ఉండి, చేయూత నిచ్చేవారని, ముఖ్యంగా కాపు సంక్షేమానికి ఎనలేని కృషి చేసారని కొనియాడారు. అనంతరం వృద్దులకు, వికలాంగులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో అధికారి నాగు, గంద్రోతు వీర గోవిందరావు, జనిపిరెడ్డి కృష్ణంరాజు, సఖినాల గణపతి, కోపెల్ల దుర్గారావు అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు. కొత్తపేటలో స్వర్గీయ మోహన్ రంగా విగ్రహానికి శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో కొలువై దేవుడిగా స్థిరస్థాయిగా నిలిచిపోయే మహనీయుడన్నారు. తన తండ్రి చిర్ల సోమ సుందరరెడ్డి గార్కి రంగా చిరకాల మిత్రుడని ఆయన అన్నారు. రంగా వెలుగునిచ్చే సూర్యడులాంటివారని ఆయన అన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

## గురువుల ఆశీర్వాదం పొందిన విద్యార్థినీ విద్యార్థులు



పెద్దాపురం : తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురం మండలం కట్టమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 25 సంవత్సరముల క్రితం విద్యనభ్యసించి, వివిధ దేశాలలో స్థిరపడిన విద్యార్థినీ విద్యార్థులు తమకు 10వ తరగతి (1991-92) బ్యాచ్‌లో ఉత్తీర్ణత పొందడానికి విద్య నేర్పిన గురువులను ఇటీవల ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థి జెడ్‌పిటిసి సభ్యుడు సుందరపల్లి శివ నాగరాజు ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో జరిగిన ఈ ఆత్మీయ సత్కార సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకరనారాయణ అధ్యక్షత వహించగా ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉపాధ్యాయులను, పూర్వ విద్యార్థినీ విద్యార్థులను పరిచయం చేసి వైదికపైకి ఆహ్వానించారు. విద్యార్దినీ విద్యార్దులు తమ గత స్మృతులను తెలుపుతూ సభలో ఆనందం పంచుకున్నారు. మరణించిన ఉపాధ్యాయులకు ముందుగా సంతాపం ప్రకటించారు. అనంతరం విశ్రాంత ఉపాద్యాయులు దాట్ల రామ్మూర్తి రాజు, పల్లెం నాగేశ్వరరావు, వి. నందికేశ్వరరావు, ఎ.వి.ఆర్. శర్మ, కట్టా బాబూరావు, జి. కొండలరావు, ఎ. పుల్లారావు, జి. లోవరాజు, కె. ఆంజనేయులు, ఎం. సూర్యనారాయణ తమ అనుభవాలను పంచుకుంటూ విద్యార్దులకు అనేక విషయాలను గురించి వివరించారు. సభ అనంతరం ఉపాధ్యాయులకు విద్యార్థులు శాలువలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. విందు వినోదాలతో కాలం గడిపారు. ఈ కార్యక్రమానికి కట్టమూరు ఉన్నత పాఠశాల చరిత్రలోనే ఒక గొప్ప కార్యక్రమం, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తలపెట్టిన ఈ సభ ప్రశంసనీయమైనదని పలువురు కొనియాడారు.

## ఘనంగా ఇంటింటికీ తెలుగుదేశం

పెద్దాపురం : మునిసిపల్ పరిధిలోగల 25, 26, 27 వార్డులలో హెూంమంత్రి, ఉపముఖ్యమంత్రి చినరాజప్ప ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ 25వ వార్డు యర్రా లక్ష్మి, 26వ వార్డు ఉమామహేశం, 27వ వార్డు హరిబాబు పాల్గొన్నారు. ప్రజలు సమ్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చినరాజప్ప హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు, తూతిక రాజు, బొడ్డు బంగారుబాబు, సత్యనారాయణ, కల్లేపల్లి రాము, అన్నాబత్తుల అంజిబాబు, వార్డు ప్రజల పాల్గొన్నారు.

# 37వవార్డులో మద్యం షాపు లైసెన్స్ రద్దు చేయాలి - ఐద్వా

విశాఖపట్నం : జివియమ్‌సి 37 వ వార్డు ఇందిరా కాలనీ-5 లో కొత్తగా ఏర్పాటు చేయ తలపెట్టిన మద్యం షాపుకు వెంటనే లైసెన్స్ రద్దు చేయాలని ఐద్వా నగర కమిటీ డిమాండ్ చేస్తోంది. స్థానిక మహిళలు, పెద్దలు చేస్తున్న పోరాటానికి ఐద్వా మద్దతు తెలియచేస్తోంది. మంగళవారం ఐద్వా నగర కార్యదర్శి ఆర్.యన్. మాధవి, నగర సహాయ కార్యదర్శులు బొట్టా ఈశ్వరమ్మ, ఏ. పుష్ప స్థానిక మహిళలను కలిసి మద్దతు తెలియ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ ప్రాంతంలో ఇప్పటికే రెండు మద్యం షాపులు ఉండగా మళ్ళీ మరో షాపుకి లైసెన్స్ ఇవ్వడం వలన మహిళల పరిస్థితి మరింత అధ్వాన్నమవుతుంది, కొండవాలు ప్రాంతంలో నివసిస్తున్న పేద కుటుంబాలలో మగవారు ఇప్పటికే మద్యం దుకాణాలకు తమ కష్టార్జితాన్నంతా ధారపోస్తున్నారు, అనారోగ్యం పాలవుతున్నారు. ఇప్పుడు కొత్తగా మద్యం దుకాణాన్ని మరింత దగ్గరగా పెట్టడం వలన మరింత సమస్యలు ఎదురవుతాయి. పిల్లలను స్కూల్స్‌కి తీశుకు వెళ్ళాలన్నా, పనులకు పోవాలన్నా మహిళలు ఆ రోడ్డు పై నడవడం ఇబ్బంది తో పాటు మద్యం బాబులు చేసే ఆగడాలు పెరుగుతాయి. చంద్రబాబు ప్రభుత్వం మద్యాన్ని నియంత్రిస్తామని చెప్పి ఇంటింటికీ మద్యం బాటిల్ అందించే పని చేస్తున్నది. రాష్ట్ర వ్యాపితంగా మహిళలు మద్యం వద్దు బాబు అని పోరాడుతున్నా ప్రభుత్వం సిగ్గు లేకుండా కొత్త షాపులకి లైసెన్స్‌లనిస్తోంది. మద్యం వలన లక్షలాది కుటుంబాలు నాశనమవుతున్నా ప్రభుత్వం మాత్రం మద్యాన్ని ఏరులై పారిస్తున్నది. ఇప్పటికే నగరంలో మహిళ భద్రత అగమ్య గోచరంగా ఉంటే విచ్చలవిడిగా కొత్త షాపులకు లైసెన్స్‌లు ఇవ్వడం దుర్మార్గం. కోట్లాది రూపాయలు అప్పనంగా దిగ మింగడానికి అలవాటుపడిన మద్యం వ్యాపారస్తులు ఎన్నికలలో పాలకులకు ముడుపులు చెల్లిస్తున్నారు కనుకనే ప్రభుత్వం బార్ యజమానులకు కొమ్ముకాస్తూ ప్రజలను వీధిపాలు చేస్తున్నది. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తక్షణమే మద్య నియంత్రణ దిశగా చర్యలు తీసుకోవాలి, ఇంధిరా నగర్ లో కొత్త మద్యం షాపుకి అనుమతులు రద్దు చేయాలి లేదంటే స్థానిక ప్రజల తో కలిసి ఐద్వా ఉద్యమిస్తుంది.

# ఆకట్టుకుంటున్న పోర్టు రైల్వే స్టేషన్ స్వచ్ఛభారత్ పార్క్



కాకినాడ : భారత ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపుకు కాకినాడ పోర్టురైల్వే స్టేషన్‌లో రైల్వే గ్యారేజ్ అండ్ వేగన్ డిపో లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని క్రమంతప్పకుండా నిర్వహిస్తు ఆ ప్రాంతంఅంతా పచ్చదనంతో సి అండ్ డబ్ల్యు ఇన్‌చార్జ్ జె. శేషగిరిరావు ఆధ్వర్యంలో అద్భుతంగా నిర్వహిస్తున్నారు. ఒకప్పుడు దుర్గంద భరితమైన ఈ ప్రాంతం నేడు అహ్లాద భరితంగా ఉండడమేకాక రైల్వేకాలనీలో నివాసముంటున్న ప్రజలకు ఈ ప్రాంతం సుందరవనంగా రూపుదిద్దుకుంది. మొక్కలునాటే కార్యక్రమంలో విద్యార్థులను కూడా భాగస్వాములను చేస్తు వారి అందరిచేతా కొబ్బరిమొక్కలను నాటించడమేకాక తానుకూడా స్వయంగా మొక్కలునాటే కార్యక్రమంలో శేషగిరిరావు పాల్గొనడం సిబ్బందిలో క్రమశిక్షణా ఉత్సాహం పెరిగేందుకు దోహదపడి ఆ ప్రాంతమంతా కార్పొరేటు స్థాయి స్వచ్ఛభారత్ పార్క్‌లా తయారైందనడంలో సందేహంలేదు. పోర్టు రైల్వేస్టేషన్‌లో వృధాగా పడివున్న వేస్టేజ్‌నికూడా ఈ పార్క్‌ల రక్షణ నిమిత్తం ప్రహరిగోడగా నిర్మించడంవల్ల మొక్కల రక్షణకు ఎంతో ఉపయోగపడింది. ఫల పుష్ప మొక్కలతోపాటు సుగంధద్రవ్యాలు తాలూకు మొక్కలనుకూడా ఏర్పాటుచేయడానికి స్వంత ఖర్చుతో కడియంనుండి తీసుకువచ్చి ఇక్కడ నాటడంవల్ల ఈ ప్రాంత ప్రజలకు మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధను కలుగజేసిన శేషగిరిరావు సేవలను ఉన్నతాధికారులుసైతం కీర్తిస్తు అభినందించడం సిబ్బందిలో మరింత ఆనందాన్ని కలగజేస్తోంది. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందికి అల్పాహారం తీసుకోవడానికి ఇన్నాళ్ళు ఇబ్బందిపడుతుంటే దాన్నికూడా గమనించి వారి అందరికోసం రాయతీపై సిబ్బంది సహకారంతో ప్రత్యేక క్యాంటిన్ కూడా ఏర్పాటుచేయడమేకాక క్యాంటీన్‌లో అసరమైన సామాన్లను తనతోపాటు సిబ్బందికూడా భాగస్వాములను చేస్తు ఏర్పాటుచేయడం శేషగిరిరావులోని కార్యదక్షతకు నిదర్శనం. పరిసర ప్రాంతాలకు చెందిన గేదెలు నిత్యం రావడం ఈ వనాలను పాడుచేయడం వల్ల తిరిగి వాటి రక్షణకు ప్రత్యేక శ్రద్ధ పెట్టామని ప్రజలుకూడా గమనించాల్సిందిగా ఆయన విజ్ఞప్తిచేయడం మొక్కల పట్ల ఉన్న అభిమానాన్ని చాటుతోంది. ఇప్పటివరకు 500 మొక్కలుపైగా నాటడం జరిగిందని 1000 మొక్కల వరకు నాటాలన్నదే తన లక్ష్యమని శేషగిరిరావు ప్రకటించారు. దుర్గందభరిత ప్రాంతాలను మంచి మట్టితో పూడ్చి అక్కడ కూడా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ఒకప్పుడు ఈ ప్రాంతంలో అధికారులు పర్యటించాలంటే ఎంతో ఇబ్బంది పడేవారని నేడు పర్యటించకుండా వెళ్ళలేకపోతున్నారని మరొక అధికారి రవికృష్ణ చెప్పారు. శేషగిరి రావు ఆధ్వర్యంలో అధికారుల సహకారంతో ప్రత్యేక సమావేశ మందిరాన్నికూడా ఏర్పాటుచేయడంవల్ల సమావేశాలనిర్వహణకు ఎంతో అనుకూలమైందని ఆయన అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలలో మహిళలు పిల్లలు అధికారులు అందరూ స్వచ్ఛందంగా పాల్గొంటూ శేషగిరిరావు ప్రయత్నాన్ని విజయవంతం చేయాలన్న లక్ష్యం అందరిలో కన్పిస్తోంది.

# *వాడపల్లి వెంకన్న ఆదాయం 29 లక్షలు*



**స్వామి వారి ఆలయంలో హుండీ లెక్కిస్తున్న దృశ్యం**

రావులపాలెం : కోరిన కోర్కెలు తీర్చే దేముడు, ఏడు శనివారముల వెంకన్న, కోనసీమ తిరుపతిగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు, ఈఓ ఎమ్. సత్యనారాయణరాజు, దేవాదాయ శాఖ తనిఖీ అధికారుల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపులో 34 రోజులకు గాను హుండి ఆదాయం 29 లక్షల 00 వేల 987 రూపాయలు వచ్చినట్లు వారు తెలిపారు.

ప్రధాన హుండీల ద్వారా 19 లక్షల 50 వేల 083 రూపాయలు రాగా అన్నదాన పథకం ద్వారా 9 లక్షల 50 వేల 904 రూపాయలురాగా 12 గ్రాముల బంగారం, 295 గ్రాముల వెండి వచ్చినట్లు వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సాయిరామ్, శివ, తోటకూర సుబ్బరాజు, ఏపుగంటి రాజు, నాగేశ్వరరావు తదితరులతోపాటు గ్రామస్తులు, ఆలయ సిబ్బంది, అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్రభాను

## విభిన్న పాత్రలో సమంత..



సినీ పరిశ్రమలో సుదీర్ఘ కాలం హీరోయిన్లుగా నిలదొక్కుకోవడం అంత ఆషా మాషీ వ్యవహారం కాదు. కావాల్సినంత టాలెంట్ ఉన్నా.. ఒక్కోసారి ఒక్క అవకాశం చేతిలో ఉండకపోవచ్చు. అదే సమయంలో 'పెళ్లి' కూడా హీరోయిన్ల కెరీర్‌ను మలుపు తిప్పుతుంది. పెళ్లయిన హీరోయిన్లను హీరోల పక్కన చూపించడానికి ఇష్టపడని దర్శకులు, నిర్మాతలు ఉన్న ఇండస్ట్రీ మనది. ఇక కొంతమంది హీరోయిన్లయితే సహజంగానే పెళ్లి తర్వాత గ్లామర్ పాత్రల కన్నా విభిన్న తరహా పాత్రలు చేయడానికే మొగ్గుచూపుతారు. ఇప్పుడదే దారిలో నడుస్తున్నారు అక్కినేని సమంత.. పెళ్లి అయిన కొద్ది రోజులకే షుటింగ్స్‌లో బిజీ బిజీగా గడుపుతున్నారు సమంత. అయితే పెళ్లి తర్వాత ఆమె ఎంచుకుంటున్న పాత్రలు విభిన్నంగా ఉన్నాయనే చెప్పాలి. విశాల్ 'ఇరంబు తిరై' చిత్రంలో సమంత పోషిస్తున్న పాత్రే ఇందుకు ఉదాహరణ. డాక్టర్ రతి దేవి అనే కీలక పాత్రలో సమంత ఇందులో నటిస్తున్నారు. మలుపు తిప్పే పాత్ర: సైకాలజిలో పీహెచ్‌డి చేసిన యువతి పాత్రలో సమంత 'ఇరంబు తిరై'లో కనిపించనున్నారు. కథను మలుపు తిప్పే ఆసక్తికర స్క్రీన్ ప్లే ఈ పాత్రతో ముడిపడి ఉంటుందట. ట్రెడిషనల్ లుక్స్: 'ఇరంబు తిరై'లో సమంత పాత్రకు సంబంధించి ఇటీవలే ఫస్ట్ లుక్ కూడా విడుదల చేశారు. ఇందులో చీర కట్టులో సాంప్రదాయబద్ధంగా కనిపిస్తున్నారు సమంత. అభిమానులను ఈ పోస్టర్ విపరీతంగా ఆకట్టుకుంది. తెలుగు, తమిళ భాషల్లో ఒకేసారి: విశాల్ హీరోగా నటిస్తోన్న ఈ సినిమా ప్రస్తుతం చివరి దశలో ఉంది. త్వరలోనే నిర్మాణంతర కార్యక్రమాలు కూడా పూర్తి చేసి 2018 జనవరిలోనే విడుదలకు ప్లాన్ చేస్తున్నారు.

## ఓవైపు సినిమాలు.. మరోవైపు బిజినెస్..



క్రేజ్ ఉన్నప్పుడే దాన్ని క్యాష్ చేసుకోవడం సెలబ్రిటీలకు వెన్నతో పెట్టిన విద్య. ఓవైపు సినిమాలు.. మరోవైపు బిజినెస్.. ఇలా రెండు చేతులా సంపాదిస్తున్న సెలబ్రిటీలకు ఇప్పుడు కొదువ లేదు. ఈ జాబితాలో తాజాగా మరో హీరోయిన్ కూడా చేరిపోయారు. శ్రీలంకన్ బ్యూటీ జాక్వెలిన్ ఫెర్నాండెజ్ తాజాగా హోటల్ బిజినెస్ లోకి అడుగుపెట్టారు. ఇంతకీ ఈ బ్యూటీ ఆమె హోటల్‌కు ఏం పేరు పెట్టిందో తెలుసా.. శ్రీలంకలో చైన్ హోటల్స్ బిజినెస్‌ను ప్రారంభించిన జాక్వెలిన్.. ఆ హోటల్స్‌కు కామసూత్ర అని పేరు పెట్టారు. హోటల్స్ పేరు కాస్త డిఫరెంట్‌గా పెట్టాలని ట్రై చేసేవాళ్లున్నారు కానీ.. ఇలా 'కామసూత్ర' అని పెట్టడమేంటోనని ఈ సంగతి తెలిసి చాలామంది ఆశ్చర్యపోతున్నారు. హోటల్స్‌కు 'కామసూత్ర' అనే టచ్ ద్వారా కావాల్సినంత పాపులారిటీ వస్తుందని జాక్వెలిన్ భావించి ఉండవచ్చు. పైగా కామసూత్ర అన్న పేరు ప్రపంచవ్యాప్తంగా పాపులర్. ఇలాంటి పదాలు జనాల్లో ఎప్పటినుంచో పాతుకుపోయి ఉన్నాయి కాబట్టి.. ఇప్పుడదే పేరుతో ఆమె హోటల్ బిజినెస్ మొదలుపెట్టేశారు. జాక్వెలిన్ క్రిస్మస్ వేడుకలు: తొలిసారి క్రిస్మస్ వేడుకలను ముంబైలో జరుపుకున్నారు జాక్వెలిన్. పండుగను ఎలా ఎంజాయ్ చేశారని అడిగితే.. 'స్నేహితులతో కలిసి డిన్నర్, టేస్టీ పాస్తా.. ఒక గ్లాస్ వైన్, సినిమాలు చూస్తూ.. అలా అలా..' అని ముగించేశారు. జాక్వెలిన్ సినిమాలు: 2011లో మర్డర్-2 సినిమా ద్వారా ఇండియన్ స్క్రీన్ పై జాక్వెలిన్ మెరిసింది.

## ఇట్స్ టూ మచ్ గురూ..



వివాదాలు, శృంగారభరిత అంశాలు ఒకరకంగా మేగ్నట్ లాంటివే. డిజిటల్ మీడియాలో ఈ కంటెంట్‌కు ఉన్నంత పాపులారిటీ, ఎట్రాక్షన్ మిగతా వాటికి ఉండదు. దీన్ని క్యాష్ చేసుకునేందుకు సోషల్ మీడియాలో చాలామంది హల్‌చల్ చేస్తూనే ఉంటారు. అలా హల్‌చల్ చేసేవాళ్లలో పూనమ్ పాండే స్పెషల్ అనే చెప్పాలి. ఎందుకంటే.. ప్రతీ పండుగ పూట పూనమ్ తన అంగాంగ ప్రదర్శనలతో బోల్డ్ షో కు సిద్దమైపోతుంది. తాజాగా క్రిస్మస్ వేళ.. ఓ ఎరోటిక్ వీడియోతో తన బోల్డ్ నెస్‌ను మరోసారి చాటుకుంది. ఆ విశేషాలు మీకోసం.. క్రైస్తవులు పవిత్రంగా జరుపుకునే క్రిస్మస్ పండుగను పూనం పాండే 'ఎరోటిక్రిస్మస్'గా మార్చేసింది. కేవలం బోల్డ్‌నెస్‌కే పరిమితమవలేదు. పోర్న్ చిత్రాల్లో మాదిరి కొన్ని డర్టీ చేష్టలతో రెచ్చిపోయింది. పూనం పాండే వీడియో కొంతమంది నెటిజెన్స్ 'సెక్సీ' అంటూ పొగుడుతుంటే మరికొంతమంది మాత్రం.. 'అబ్బే నీ గత వీడియోల కంటే ఇదేమంత బాగా లేదు' అని అభిప్రాయపడుతున్నారు. ఇక మరికొంతమంది మాత్రం పండుగ పూట కూడా నీ డర్టీ వేషాలేంటి? అని కడిగిపారేస్తున్నారు. టెక్నికల్‌గా: టెక్నికల్‌గా చూసుకుంటే ఈ వీడియోకు కలరింగ్ పెద్ద మైనస్ అనేది కొంతమంది నెటిజెన్స్ అభిప్రాయం. డార్క్ లో కాకుండా కలర్స్ లో వీడియో ఉండి ఉంటే మరింత ఎట్రాక్టివ్ గా ఉండేదని వారు అభిప్రాయపడుతున్నారు. ఏదైతేనేం..: ఎవరి అభిప్రాయాలు ఎలా ఉంటే ఏంటి?.. పూనం పాండేకు కావాల్సింది జనం ఎటెన్షన్. ఆ విషయంలో ఆమె ఎప్పుడూ సక్సెసే. తాను ఏ ఫోటో పెట్టినా.. వీడియో పెట్టినా క్షణాల్లో వైరల్ అవుతుంది. వివాదాలకు ఆమెకు పనిలేదు. తన మీద రాళ్లు వేసేవాళ్ల గురించి అసలు పట్టించుకోదు. ఇప్పుడైనా.. ఎప్పుడైనా.. తన బోల్డ్‌నెస్‌కు హద్దులు లేవని చెప్పడమే పూనమ్ ఉద్దేశం.

## హీరోగా నో హ్యాపీ



సునీల్ నటించిన '2 కంట్రీస్' మూవీ డిసెంబర్ 29న విడుదల కాబోతోంది. సినిమా ప్రమోషన్లో భాగంగా ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో పాల్గొన్న సునీల్ సినిమా గురించిన విశేషాలతో పాటు తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలు కూడా చెప్పారు. ఈ సినిమాలో నా క్యారెక్టర్ విలేజ్ పర్సన్. నా పాత్రకు ఇంకో కంట్రీతో రిలేషన్ ఎలా అంటే... ఎవడిదో పెళ్లి సంబంధాన్ని చెడగొడదామనుకుని నేను కనెక్ట్ అయిపోయి... వాడిది చెడగొడుతున్నాను అనుకుంటూ నేను కనెక్ట్ అయిపోయి, ఒకే ఇది మంచి సంబంధం, గ్రీన్ కార్డ్ ఫ్రీగా వస్తుంది అనే ఆలోచనతో, డబ్బుల కోసం చేసే క్యారెక్టర్. అయితే క్యారెక్టర్ మాత్రం బ్యాడ్ కాదు. వీడికి అప్పులు బాగా ఉంటాయి, మనీ కావాలి, డబ్బు కోసం ఒక అమ్మాయిని పెళ్లి చేసుకుంటాడు. చేసుకుని ఆ అమ్మాయిని చూసి మారతాడు..... అని సునీల్ తెలిపారు. చిరు తర్వాత నాని నే..! ఖీఅశ్రీఎఱఎమ్ఘ్ ఎవశ్రీబస్త్రబ అందరూ మంచోళ్లే ఉంటారు ఇందులో మెయిన్ విలన్ లాంటి నెగెటివ్ క్యారెక్టర్లు అయితే ఉండవు. సినిమాలో అక్కడక్కడా ఇన్సిడెంటల్ గా నెగెటివ్ పర్సన్స్ వచ్చి వెళ్లి పోతారే కానీ, పర్మినెంటుగా ఒక నెగెటివ్ క్యారెక్టర్ సినిమా అంతా రన్నవ్వడం ఉండదు. సినిమాలో అందరూ మంచోళ్లే ఉంటారు. సిచ్యువేషన్ బట్టి ఒకరిద్దరు నెగెటివ్ గా నిలబడటం తప్ప సినిమాలో అసలు విలన్ క్యారెక్టర్ లేదు. చాలా రోజుల తర్వాత నా కైండ్ ఆఫ్ సినిమా చేశాను.... అని సునీల్ తెలిపారు. 40 శాతం కట్ చేసినా, ఇంకా 90 శాతం కామెడీ ఉంది సినిమాలో అభిమానులకు కావాల్సిన ఎలిమెంట్స్ అన్నీ దొరుకుతాయి. 40 శాతం కామెడీ కట్ చేసిన తర్వాత కూడా ఇంకా 90 శాతం కామెడీ ఉంది. సినిమా ఫస్టాఫ్ గంట 40 నిమిషాలు వచ్చేసింది. నేనే మాగ్జిమమ్ డైలాగ్ చాలా స్పీడుగా, ఫాస్టుగా చెబుతాను. మీరు పది పేజీల సీన్ నాకు ఇస్తే... దాన్ని 3 పేజీల సీన్ అనిపించేలా చేస్తాను. ఎదుటివారు చెప్పడమే లేటు. రవితేజగారు, నేను కాంబినేషన్ పడితే.... 20 పేజీల సీన్ 2 పేజీల్లో అయిపోతుంది. 2 కంట్రీస్' లో నా నుండి కోరుకునే కామెడీ కంటే కూడా ఎక్కువ ఉంటుంది. థియేటర్ నుండి బయటకు వచ్చేపుడు చిన్న ఎమోషనల్ ఫీలింగుతో ప్రేక్షకులు వస్తారు. లాస్ట్ 2 సీన్లు తప్ప సినిమా అంతా కామెడీయే.... అని సునీల్ తెలిపారు. హీరోయిన్ ఎంపిక విచిత్రంగా జరిగింది హీరోయిన్ గురించి చెప్పాలంటే.... సినిమా లొకేషన్లు చూడటానికి కెమెరామెన్ రాంప్రసాద్, డైరెక్టర్ గారు యూఎస్ఏ వెళ్లారు. వెళ్లినపుడు మనీషా రాజ్(హీరోయిన్) గారి ఇంట్లో గెస్ట్ గా దిగారు. అప్పటికీ ఆమెను హీరోయిన్ గా అనుకోలేదు. యూఎస్ఏలో ఆమె ఫాదర్, మదర్ డాక్టర్స్. అక్కడ ఆ అమ్మాయిని చూసి సినిమాకు అడగొచ్చా లేదా అని కాస్త ఇబ్బంది పడ్డారు. ఆమె వాస్తవానికి హాలీవుడ్లో సింగర్ అవ్వడానికి ట్రై చేస్తోంది. తను గిటారిస్టు కూడా. మన సినిమా క్యారెక్టర్ కూడా ఎన్నారై క్యారెక్టరే, పైగా ఈ అమ్మాయి తెలుగు అమ్మాయి. యూఎస్ఏలో పుట్టి పెరగడం వల్ల అక్కడి కల్చర్ ఉంది. అలాగే ఇండియన్ కల్చర్ ఉంది. ఆ అమ్మాయి పర్ఫెక్ట్‌గా సూటవుతుంది కదా అని అడిగారు. మొదట వాళ్ల అమ్మా, నాన్నఒప్పుకోలేదు. తర్వాత కన్విన్స్ చేశారు. సరే ఈ సినిమా వరకు చేస్తుంది అని ఓకే చెప్పారు... అని సునీల్ తెలిపారు. . చిన్నపుడు నేను ఎత్తుకున్న పాపే హీరోయిన్, షాకయ్యాను నేను సొంతం సినిమాకు షుటింగ్ కోసం తొలిసారి ఫారిన్ వెళ్లాను. న్యూజిలాండ్ లో షుటింగ్ జరిగింది. అపుడు ధర్మవరపు సుబ్రహ్మణ్యం గారు సింగపూర్ వెళదాం అంటే వెళ్లాను. అక్కడ చాలా మంది అభిమానులు మాతో ఫోటోలు దిగారు. అదే సమయంలో ఒక యంగ్ కపుల్ వచ్చి మాతో ఫోటో దిగారు. వారి పాపను ఎత్తుకోమంటే ఎత్తుకుని ఫ్యామిలీ ఫోటో దిగాను. ఫస్ట్ డే షుటింగ్ అయిన తర్వాత హీరోయిన్ ఫాదర్ మా అమ్మాయిని మీరు చిన్నపుడు ఎత్తుకున్నారు గుర్తుందా? అన్నారు. నేను వెంటనే ఆశ్చర్యపోయాను. మీరు సింగపూర్లో ఎయిర్ పోర్టులో మాతో ఫోటో దిగారు. ఆ పాపే ఇపుడు మీ సినిమాలో హీరోయిన్ అనగానే షాకయ్యాను.... అని సునీల్ తెలిపారు. కమెడియన్‌గా ఉన్నపుడే హ్యాపీగా ఉన్నాను మీరు కమెడియన్‌గా హ్యాపీగా ఉన్నారా? హీరోగా హ్యాపీగా ఉన్నారా? అంటే కమెడియన్ గానే హ్యాపీగా ఉన్నాను అని సునీల్ సమాధానం ఇచ్చారు. కమెడియన్ అయితే సక్సెస్ కి, ఫెయిల్యూర్ కి సంబంధం లేదు. అన్ని సినిమాల్లో వస్తాం. ఎక్కువ సార్లు ఆడియన్స్‌తో ఇంటరాక్ట్ అవుతాం. హీరో అయిన తర్వాత అందరికీ దూరం అయిన ఫీలింగ్ ఉంది. నాకు రెగ్యులర్ గా అందరినీ కలిసే అలవాటు కూడా లేదు. షుటింగ్ లేకుంటే ఇంటి దగ్గర ఉంటాను. ఎప్పుడైనా జిమ్ముకు వర్కౌట్ కోసం వెళతాను. ఎవరైనా అవసరం ఉంటే పిలుస్తారు, మధ్యలో వెళ్లి వారిని డిస్ట్రబ్ చేయడం ఎందుకు? అని వెళ్లను. ఎప్పుడైనా ఖాళీగా ఉంటే పంజాగుట్టలో నేను త్రివిక్రమ్, ఇంకా ఫ్రెండ్స్ ఉన్న మా పాత రూంకు వెళతాను. కలిస్తే త్రివిక్రమ్‌నే కలుస్తాను. ఆ రూం ఇంకా ఉంది.... అని సునీల్ తెలిపారు.

## సల్మాన్ అయితే ఏంటీ...





అభిషేక్ బచ్చన్‌తో పెళ్లి, ఆరాధ్య పుట్టిన తర్వాత అందాలతార ఐశ్వర్యరాయ్ సినిమాల వేగం పెంచేసింది. ప్రస్తుతం ఫన్నే ఖాన్ అనే చిత్రంలో నటిస్తున్నది. రిలీజ్ అంతా సవ్యంగా జరుగుతుందని అనుకొంటున్న తరుణంలో ఐష్‌కు పెద్ద షాక్ తగిలింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. షాకిచ్చిన సల్మాన్ ఖాన్ ఐశ్వర్యకు షాక్ తగిలింది మరెవరి నుంచో కాదు ఏకంగా తన మాజీ ప్రియుడు సల్మాన్ ఖాన్ నుంచే. సల్మాన్ ఖాన్ చిత్రం రేస్ 3 చిత్రంతో ఐశ్వర్యరాయ్ ఢీకొనాల్సి రావడం కొంత ఇబ్బంది పెట్టే సమస్యే. అయితే సల్మాన్ బెదరకుండా ఏకంగా మాజీ లవర్‌ను ఎదుర్కోవడానికి ఐశ్వర్య సిద్ధమైందట. ఐశ్వర్య రిలీజ్ డేట్ ప్రకటన ఫన్నేఖాన్ రిలీజ్ డేట్‌పై నిర్మాత ప్రేరణ అరోరా స్పందించారు. ఈ చిత్రంలో ఐశ్వర్య ప్రధాన నటి. ఆ సినిమా ఎప్పుడు రిలీజ్ కావాలో ఆమెకు తెలుసు. ఐశ్వర్య సమ్మతితోనే రిలీజ్ డేట్ ప్రకటించాం అని ఆమె చెప్పారు. సల్మాన్ వర్సెస్ ఐశ్వర్య ఐశ్వర్య వర్సెస్ సల్మాన్ అంశం బాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. సల్మాన్ ఖాన్‌ను ఢీకొనడం సరికాదు అనే వాదనను కొందరు వినిపిస్తుండగా, ఏ సినిమా బాగుంటే ఆ సినిమాకు ప్రేక్షకుల ఆదరణ ఉంటుంది. దాంతోనే బాక్సాఫీస్ ఫలితం నిర్ధారణ అవుతుంది అని మరికొందరు అంటున్నారు. క్రిస్మస్ పార్టీలో ఐశ్వర్య చిత్ర షుటింగుల, ఇతర కార్యక్రమాల్లో బిజీగా ఉంటూనే ఐశ్వర్య పార్టీలో మునిగి తేలుతున్నది.

ఇటీవల అభిషేక్, రణ్‌బీర్ కపూర్‌తో కలిసి క్రిస్మస్ పార్టీలో ఎంజాయ్ చేసింది. సోషల్ మీడియాలో ఈ ఫొటోకు మంచి స్పందన వచ్చింది. మాజీ ప్రేయసితో సల్మాన్ ఐష్‌కు ఏ మాత్రం తగ్గకుండా టైగర్ జిందా హై ప్రమోషన్‌లో బిజీగా గడుపుతూ తన మాజీ ప్రేయసి కత్రినా కైఫ్‌తో క్రిస్మస్ వేడుకలను జరుపుకొంటున్నారు.

శాంటాక్లాజ్ టోపితో సెల్ఫీలు దిగుతూ కత్రినాతో సమయాన్ని ఎంజాయ్ చేస్తున్నారు. దుమ్మురేపుతున్న టైగర్ సల్మాన్, కత్రినా కైఫ్ నటించిన టైగర్ జిందా హై చిత్రం బాక్సాఫీస్ వద్ద దుమ్ము రేపుతున్నది. ఈ చిత్రానికి అన్నివర్గాల ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తున్నది. టైగర్ జిందా హై చిత్రంపై క్రిటిక్స్ కూడా ప్రశంసల వర్షం కురిపించడం గమనార్హం.

## నంబర్‌వన్ జట్టుకు కోచ్ అయి ఉండి

# ఇలా మాట్లాడటం సరికాదు

● కోచ్ రవిశాస్త్రికి ట్విటర్ చురకలు ● పదవికి రాజీనామా చెయ్యి



దిల్లీ: భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ రవిశాస్త్రికి నెటిజన్లు చురకలంటించారు. ముంబయిలోని వాంఖడే మైదానంలో భారత్-శ్రీలంక మధ్య జరిగిన చివరి టీ20 అనంతరం రవిశాస్త్రి మాట్లాడుతూ.. మా వరకు టీ20 క్రికెట్ గురించి పెద్దగా పట్టించుకోం. గెలుపోటముల గురించి లెక్కే లేదు. ఈ ఫార్మాట్ ద్వారా యువ క్రికెటర్లకు అవకాశాలు ఇవ్వడం అలవాటుగా చేసుకున్నాం అని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

శాస్త్రి వ్యాఖ్యలు నెటిజన్లకు ఆగ్రహం తెప్పించాయి. దీంతో వారు ట్విటర్ వేదికగా చురకలంటించారు. నంబర్‌వన్ జట్టుకు కోచ్ అయి ఉండి ఇలా మాట్లాడటం సరికాదు, టెస్టు, వన్డేలను ఎలా సీరియస్‌గా తీసుకుని ఆడుతుందో టీ20లను టీమిండియా అలాగే ఆడుతోంది. అలాంటప్పుడు శాస్త్రి ఇలా వ్యాఖ్యలు చేయడం ఏమీ బాగోలేదు, ఫార్మాట్ ఏదైనా విజయం గురించి ముందు ఆలోచించి యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇస్తారు. అతను చెప్పిన దానికి చేసే దానికి సంబంధమే లేదు, టీ20ల గురించి అంతగా పట్టించుకోనప్పుడు ఈ ఫార్మాట్‌లో ధోనీని ఎందుకు ఆడించడం, టీ20ల్లో రెండోస్థానంలో ఉన్నాం. మన ముందు పాక్ అగ్రస్థానంలో ఉంది. నువ్వు ప్రధాన కోచ్ పదవికి రాజీనామా చేసి అండర్-19 ఆటగాళ్లకు శిక్షణ ఇవ్వు. భారత్‌కు అన్ని ఫార్మాట్లు ముఖ్యమైనవే, టీ20లను పట్టించుకోనక్కర్లేదు అన్న రవిశాస్త్రిని వీలైనంత త్వరగా బయటికి పంపించండి, టీ20ల్లో భారత్ ఇక మంచి ప్రదర్శన చేయకపోయినా పర్వాలేదా? ఇప్పటి వరకు టీ20 మ్యాచ్ టిక్కెట్లు కొని నా డబ్బులు, సమయాన్ని వృథా చేసుకున్నాను అంటూ పలువురు చురకలు అంటించారు. మరికొందరేమో రవిశాస్త్రి చేసిన వ్యాఖ్యల్లో నిజం లేకపోలేదు. టీ20ల గురించి పట్టించుకోం అంటే టెస్టులు, వన్డేలపైనే ఎక్కువగా తమ దృష్టి అంటూ కోచ్‌కు మద్దతుగా నిలిచారు.

## మంత్రి దేవినేనికి తప్పిన ప్రమాదం



అనంతపురం: ఆంధ్రప్రదేశ్ భారీ నీటి పారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు ప్రమాదం తప్పింది. బెంగళూరు నుంచి అనంతపురానికి వెళ్తుండగా కోన వద్ద హంద్రీనీవా కాలువను చూడాలని, కారు ఆపాల్ని ఆయ్న ఙ్ డ్రైవర్‌కు సూచించారు. దీంతో ఒక్కసారి కారు నిలపడంతో కాన్వాయ్‌లోని మరో కారు వెనుక నుంచి వచ్చి ఢీకొట్టింది. ఈ వాహన శ్రేణి ప్రమాదంలో మంత్రి దేవినేనితో పాటు ఇతరులు సురక్షితంగా బయటపడ్డారు.

## దీప పార్టీ కార్యాలయంపై రాళ్ళదాడి



చెన్నై : అమ్మ జయలలిత మేన కోడలు దీప జయకుమార్ పార్టీ కార్యాలయంపై మంగళవారం రాళ్ళ దాడి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు ఈ కార్యాలయంపై రాళ్ళు విసిరారు. దీప మీడియాతో మాట్లాడుతూ అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ఈ దాడి జరిగిందని చెప్పారు. మూకుమ్మడిగా కొందరు వ్యక్తులు వచ్చి రాళ్ళు విసిరారని తెలిపారు. ఈ దాడిలో కిటికీ అద్దాలు పగిలిపోయాయని చెప్పారు.

ఎంజీఆర్ అమ్మ దీప పెరవాయ్ పేరుతో దీప ఓ వేదికను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ వేదిక కార్యాలయం చెన్నైలోని టీ నగర్‌లో ఉంది. రాళ్ళ దాడిపై మంబలమ్ పోలీసులకు దీప ఫిర్యాదు చేశారు.

## సుష్మా స్వరాజ్‌తో కుల్‌భూషణ్ కుటుంబీకుల భేటీ



న్యూఢిల్లీ : విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్‌తో కుల్‌భూషణ్ జాదవ్ కుటుంబ సభ్యులు మంగళవారం భేటీ అయ్యారు. సఫ్దర్ జంగ్‌లోని సుష్మా స్వరాజ్ నివాసంలో ఆమెను కుల్ భూషణ్ తల్లి అవంతిక, భార్య చేతన కలిశారు. సుమారు 3 గంటలపాటు సమావేశం జరిగింది. వీరితోపాటు పాకిస్థాన్‌లో భారత హై కమిషనర్ జే పీ సింగ్ కూడా ఉన్నారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశం అత్యంత రహస్యంగా జరగడం గమనార్హం. సోమవారం మధ్యాహ్నం పాకిస్థాన్‌లో కుల్ భూషణ్ జాదవ్‌తో జరిగిన సమావేశం వివరాలను అవంతిక, చేతన వివరించినట్లు తెలుస్తోంది. సుష్మా స్వరాజ్‌తో భేటీ ముగిసిన తర్వాత అవంతిక, చేతన ఓ ప్రైవేటు ట్యాక్సీలో తిరిగి వెళ్ళిపోయారు, మీడియాతో మాట్లాడలేదు. వీరితోపాటు ఆ ట్యాక్సీలో ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

భారత నావికా దళ మాజీ అధికారి కుల్ భూషణ్ జాదవ్ గూఢచారి అని పాకిస్థాన్ ఆరోపించింది. ఆ దేశ మిలిటరీ కోర్టు ఆయనకు మరణ శిక్ష విధించింది. ఈ శిక్ష అమలుపై అంతర్జాతీయ న్యాయస్థానం స్టే విధించింది. భారతదేశ దౌత్యాధికారులు ఆయనను కలిసి, మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని భారత ప్రభుత్వం పదే పదే కోరుతోంది. కానీ పాకిస్థాన్ తిరస్కరిస్తోంది. ఆయనను ఆయన తల్లి, భార్య కలిసేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపింది. సోమవారం జాదవ్‌ను ఆయన తల్లి అవంతిక, భార్య చేతన కలిశారు. అయితే స్వేచ్ఛాయుత వాతావరణంలో వీరి సమావేశం జరగలేదు.

## పొగరుతోనే మాల్యాకు ఇబ్బందులు

### ఎయిర్‌డెక్కన్ ఛైర్మన్





ముంబయి: రాజకీయ వివాదాల కంటే ఆయనకున్న పొగరు, ఆడంబరాలే వ్యాపారవేత్త విజయ్ మాల్యాను ఇబ్బందుల్లో పడేశాయని అంటున్నారు ఎయిర్‌డెక్కన్ ఛైర్మన్ జీ.ఆర్ గోపీనాథ్. వివిధ బ్యాంకులకు వేలాది కోట్ల రుణాలు ఎగ్గొట్టి లండన్‌లో తలదాచుకున్న మాల్యా గురించి గోపీనాథ్ మీడియాతో మాట్లాడారు.

2007లో గోపీనాథ్ తన ఎయిర్‌డెక్కన్ కంపెనీని మాల్యాకు రూ.1000 కోట్లకు అమ్మేశారు. అన్ని కోట్లు సంపాదిస్తున్నప్పుడు బ్యాంకులకు అప్పులు తిరిగి చెల్లించేసి ఉండాల్సిందని గోపీనాథ్ అభిప్రాయపడ్డారు. సమస్యలు వచ్చినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలుసుకునేంత జ్ఞానం మాల్యాకు లేదని గోపీనాథ్ అన్నారు. యూపీఏ ప్రభుత్వం పవర్‌లో ఉన్నప్పుడే మాల్యా వివిధ బ్యాంకుల నుంచి అప్పు తీసుకున్నారని తెలిపారు.

రెండు పార్టీలకు చెందిన నేతలు మాల్యాతో కలిసి ఫార్ములా వన్ రేసులు, ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించేవారని ఇప్పుడేమో మాల్యాను తిట్టిపోస్తున్నారని గోపీనాథ్ అన్నారు. మాల్యాకు చాలా కంపెనీలు ఉన్నప్పుడు వాటి నుంచి వచ్చే ఆదాయంతో అప్పులు తీర్చేసుంటే కింగ్‌ఫిషర్ దక్కేదని..

కానీ ఇప్పుడు పరిస్థితి చేయి దాటిపోయిందని గోపీనాథ్ అభిప్రాయపడ్డారు. భారత్ బ్యాంకులకు రూ.9వేల కోట్లు రుణాలు ఎగ్గొట్టి లండన్ పారిపోయిన విజయ్‌మాల్యాని స్కాట్‌లాండ్ పోలీసులు గతంలో అరెస్ట్ చేశారు.

అయితే భారత్, యూకే మధ్య ఉన్న నేరస్థుల అప్పగింత ఒప్పందం ప్రకారం మాల్యాను వెనక్కి రప్పించేందుకు భారత్ ప్రయత్నిస్తోంది

## సింగపూర్ అధ్యయన యాత్రకు గీతం ఫిన్‌టెక్ విద్యార్థులు



సాగర్‌నగర్ : దేశంలో తొలిసారిగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నెలకొల్పిన ఫిన్‌టెక్ అకాడమీలో ఎంబిఎ ఫిన్‌టెక్ కోర్సును అభ్యసిస్తున్న 12 మంది విద్యార్థులు ఈ ఏడాది డిసెంబర్ చివరి వారంలో సింగపూర్ అధ్యయన యాత్రకు వెళ్ళనున్నారని ఫిన్‌టెక్ అకాడమీ కోఆర్డినేటర్ లెబెన్ జాన్సన్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో జరిగిన ఒప్పందంలో భాగంగా విశాఖలోని ఫిన్‌టెక్ వ్యాలీకి అవసరమైన మానవ వనరులను సిద్ధం చేయడానికి గీతం ఫిన్‌టెక్ అకాడమీ ఏర్పాటయిందని ఆయన పేర్కొన్నారు.

సింగపూర్‌లో ఫిన్‌టెక్ రంగంలో వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్న ప్రముఖ కంపెనీలు కెపిఎమ్‌జి, థాంప్సన్ రాయిటర్స్, ఒరాకిల్, జె.పి.మోర్గాన్‌లతో పాటు అక్కడి సప్లై చెయిన్ సిటీని విద్యార్థులు తమ అధ్యయన యాత్రలో సందర్శిస్తారని ఆయన పేర్కొన్నారు. సింగపూర్‌లోని నియాన్ పాలిటెక్నిక్ విద్యాలయంలో విద్యార్థుల మధ్య సాంస్కృతిక అవగాహన కార్యక్రమంలో గీతం ఫిన్‌టెక్ అకాడమీ విద్యార్థులు పాల్గొంటారని అకాడమీ కోఆర్డినేటర్ వెల్లడించారు.

మొత్తం 8రోజుల పాటు జరిగే ఈ అధ్యయన యాత్రద్వారా ఫిన్‌టెక్ రంగంపై తరగతి గదులకు పరిశ్రమలలోని వాస్తవికతకు గల వైరుద్యాలను విద్యార్థులు అవగాహన చేసుకుంటారని తెలిపారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా

# సింహగిరీశునికి పెదశేషవాహనం బహుకరణ

● అప్పన్న కరుణా కటాక్షాలతో మరిన్ని సేవలు : బోకం శ్రీనివాస్



పెదశేషవాహనం విరాళ దాత బోకం శ్రీనివాస్ దంపతులు

సింహాచలం : సింహాద్రిపై పెదశేషవాహనానికి మంగళవారం అర్చకస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 29న సింహాద్రినాథుడు ఉభయదేవేరులతో ఉత్తరద్వారం వద్ద భక్తులకు వైకుంఠనాథునిగా దర్శనమివ్వనున్నారు. ఈ పెదశేషవాహనానికి సబ్బవరం మండలం, తవ్వవానిపాలెం గ్రామానికి చెందిన బోకం శ్రీనివాస్ (గ్రేటర్ విశాఖ ఉత్తర నియోజకవర్గం మురళీ నగర్‌లో నివాసముంటున్న నెం.9 శ్రీనివాస్) రూ.2.70 లక్షలు ఖర్చు చేసి ఈ వాహనాన్ని బహూకరించినట్లు ఆలయ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శేష వాహనాన్ని ఆలయ అధికారులు, పురోహితులకు బోకం శ్రీను దంపతులు అందజేశారు. అనంతరం అప్పన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఇటీవల దసరా నవరాత్రులలో సింహాద్రప్పన్నకు అశ్వవాహనాన్ని బోకం శ్రీను బహూకరించారు. అశ్వవాహనంపై ఉభయ దేవేరులతో కలిసి సింహాద్రప్పన్న బేడా ప్రదక్షిణ గావించి భక్తులను అలరించారు. నవంబర్ 21వ తేదీన అప్పన్న చందనోత్సవాలలో భాగంగా అప్పన్న చందనానికి రూ. 50 వేలు విరాళంగా బోకం శ్రీనివాస్ అందచేశారు. అలాగే అప్పన్న దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ కోసం, నిత్యన్నదాన పథకానికి భారీ విరాళాలు రూ. 10 లక్షలు సమర్పించి ఆయన దాతృత్వాన్ని చాటుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం పెద శేష వాహన విరాళదాత బోకం శ్రీనివాస్ మాట్లాడుతూ తాము తయారు చేయించిన వాహనం స్వామివారి ఉత్తరద్వార దర్శనానికి ప్రథమంగా ఉపయోగించటమే చాలా సంతోషకరంగా ఉందన్నారు. కోరిన కోర్కెలు తీర్చే వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి కృపా కటాక్షాలతో భవిష్యత్తులో స్వామి వారికి మరిన్ని సేవలందించేందుకు ప్రయత్నించ గలవాడనని బోకం శ్రీనివాస్ తెలియజేశారు.

**అప్పన్నకు బంగారు గొలుసు విరాళం**

హైదరాబాద్‌కు చెందిన బండారు గౌతం దంపతులు కుటుంబ సభ్యులతో కలసి రూ.1.3 లక్షల విలువగల 35.65 మిల్లి గ్రాముల బంగారు గొలుసును విరాళంగా ఆలయ పర్యవేక్షకులు రమణకు అందజేశారు. దాతలకు ఎటువంటి సమాచారం కావాలన్న 9491000635 నెంబర్ కు సంప్రదించవచ్చు లేదంటే నేరుగా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వారిని సంప్రదించగలరని కార్యనిర్వాహణాధికారి కోడూరి అచ్చుత రామచంద్రమోహన్ పేర్కొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# సైకిల్ ర్యాలీ టీ-షర్టులకు కంట్రీక్లబ్ వితరణ




విశాఖ సిటీ : ఆంధ్రప్రదేశ్ పోలీస్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం నుండి అనంతపురం వరకు నిర్వహిస్తున్న సైకిల్ ర్యాలీకి విశాఖ నగరానికి చెందిన కంట్రీ క్లబ్ వారు టీ షర్టులను స్పాన్సర్ చేశారు. మేనేజర్ పి. సాంబశివరావు మరియు అకౌంట్స్ మేనేజర్ సనపల బాలకృష్ణ చేతుల మీదుగా ఏపీ పీపీఎఫ్ డీఎస్పీ జి. లక్ష్మీనారాయణకు టీ-షర్టులను అందజేశారు.

ఈ సందర్భంగా డీఎస్పీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ అనగా నేడు శ్రీకాకుళంలో సైకిల్ ర్యాలీ మొదలవుతుందని, ఈ ర్యాలీకి ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల శివగణేష్, బి.పి. రెడ్డి., మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అత్తింటి ముందు కోడలు దర్నా



అనకాపల్లి : ప్రేమించాడు... ప్రాణానికి ప్రాణంగా చూసుకుంటానని నమ్మించి తాళి కట్టాడు. ఆరు నెలల గడవక ముందే నీ అందం నాకు సరిపడదంటూ వదిలేశాడు. ప్రేమించడానికి, ఆరు నెలల కాపురం చేయడానికి పనికొచ్చిన తన అందం, జీవితాంతం కలిసి ఉండటానికి పనికిరాదనే సరికి ఆయువతి చలించిపోయింది. భర్త, అత్తమామలు వద్దన్నందుకు నిరసనగా తన బంధువులతో కలిసి అత్తింటి ముందు టెంటు వెసి ఆందోళన దిగింది. ఆ యువతి జీవితాన్ని రోడ్డుకీడ్చేసిన ఈ ఘటనకు సంబందించిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని ఉప్పలవారి వీధి తోటపాలెం వీధికి చెందిన దంతుల శ్రీనివాస్ కుమారుడు దంతుల సాయిప్రసాద్ (23) మండలంలో కేటీవీ పాలెంకు చెందిన నారపిన్ని కుమారి (21) లు ఏడాదిన్న కాలం ప్రేమించుకున్నారు. జీవితాంతం కలిసుండాలని అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానంలో పెళ్లి చేసుకున్నారు. కొన్నాళు బాగానే ఉన్న తర్వాత నుంచి ప్రసాద్ తన భార్యను ద్వేషించడం మొదలుపెట్టాడు. దాంతో కుమారికి కష్టాలు మొదలయ్యాయి. ఒక పక్క భర్తి ధ్యేషిస్తుంటే మరో పక్క భర్త దేషిస్తుంటే మరొప్రక్క అత్తమామల వేదించడంతో భరించలేకపోయింది. పుట్టింటికి వెళ్లిపోయింది. తర్వాత కేటీవిపాలెం గ్రామ పెద్దలు ఎన్నిసార్లు సంప్రదింపులు జరిపినా ప్రయోజనం లేకపోయింది. ఎంత డబ్బు కావాలన్న ఇస్తాం తప్పితే అమ్మాయిని తీసుకెళ్లి ప్రసక్తి లేదని తెగేసి చెప్పారు. దాంతో అన్ని విదాలుగా ఆలోచించుకున్న కుమారి కుటుంబీకులు చివరి ప్రయత్నంగా మంగళవారం మరోసారి బంధువులను తీసుకెళ్లి గొడవ సెటిల్ చేసుకోవాలనుకున్నారు. కాని ఎంతకి అత్తింటి వాళ్లు మాట వినకపోవడంతో గత్యంతరం లేక బంధువులతో కలిసి భర్త ఇంటి ముందు ఆందోళన కు దిగింది.

# నర్రా కుటుంబాన్ని పరామర్శించిన ఎం ఎల్ సి ఎం.వి.వి.ఎస్ మూర్తి



భీమునిపట్నం : టి.డి.పి సీనియర్ నాయకుడు నర్రా కుటుంబరావు ఇటివల గుండె పోటు తో మరణంచిన సంగతి తెలిసిందే ఆయన కుటుంబ సబ్యులను ఎం ఎల్ సి. డాక్టర్ ఎం.వి.వి.ఎస్ మూర్తి కీటిన్ పేట లో ఉన్న ఆయన బార్య నర్రా రాజ్యలక్ష్మి కుమారుడు భుజ్జిలను పరామర్శించారు.ఆయన పార్టీకి చేసిన సేవలు కొనియాడారు కార్యక్రమం లో టిడి సీనియర్ నాయకులు మారోజు గొల్లబాబు ,బోండా నరసింహమూర్తి, భీమిలి జోన్ పార్టీ అధ్యక్షుడు గంటా నూకరాజు, గాడు సన్యాసినాయుడు,పి.యోగి ,కనకల అప్పలనాయుడు,కొక్కిరి అప్పన్న,అప్పికొండఅప్పలనాయుడు,తదితరులు పాలుగున్నారు.

# క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్‌మస్ వేడుకలు

అనకాపల్లి : పట్టణంలోని గవరపాలెంలో రాజీవ్‌గాంధీ ఇండోర్‌స్టేడియం వెనుకగల క్రీస్తుసంఘం ఆధ్వర్యంలో క్రిస్‌మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన మరియు ఉచితవైద్యశిబిరాలను పట్టణ సిఐ ఎస్ విధ్యాసాగర్ ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రారంభించారు. సంఘ ఫ్రీచర్ పండ్రాన తిమోతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ఆయన మాట్లాడుతూ సర్వమానవాళికి నేడు యేసుప్రభు చూపించిన ప్రేమ,శాంతి మార్గాలే శరణ్యమని అన్నారు.క్రిస్‌మస్ కేక్‌ను కట్‌చేసి అందరికి పంచారు. అనంతరం జరిగిన వైద్యశిబిరంలో పట్టణ ప్రముఖ వైద్యులు కెకెవిఎ నారాయణరావు, బుద్ధ సురేష్ లు రోగులను తనిఖీచేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అలాగే కోరిబిల్లి పరి (పరమేశ్) బుద్ధకిషోర్‌ల ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ వారి రక్తదాన శిబిరంలో సుమారు 20 మందికి పైగా స్వచ్ఛంధంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పోలిమేరమణి, కొణతాల ప్రసాద్, పీలా రాజుకుమార్, కొణతాల శ్రీనివాసరావు, పండ్రాన పైడికొండ తదితరులతో పాటు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ వ్యవస్థాపక దినోత్సవం

నాతవరం : సిపిఐ పార్టీ 92వ వ్యవస్థాపక దినోత్సవం నాతవరంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు డిసిహెచ్.రాజుబాబు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ విశాఖజిల్లా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజపులకు 40వేల ఎకరాల భూమిని గిరిజనులకు పంచిన ఘనత సిపిఐ పార్టీదేనన్నారు. కులం, లేని, మతం లేని ఆర్థిక అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం పోరాడుతున్న పార్టీ అన్నారు. నాతవరం మండలంలో చుట్టుపక్కల గ్రామాల్లో 10వ తరగతి పాసైన గిరిజన విద్యార్థులు నర్సీపట్నం వెళ్లి కళాశాలలో చదవాల్సి వస్తుందని, నాతవరంలో ప్రభుత్వ కళాశాల నిర్మించాలని ఆయన కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక హమీలు ఇచ్చి అధికారంలో వచ్చిన తర్వాత వాటిని మర్చారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సమితి సభ్యులు షేక్ రజాక్, సిపిఐ నాతవరం మండల కార్యదర్శి అజయ్‌బాబు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగజ్జీవనరాం విగ్రహ ఆవిష్కరణ

పెదపూడి:ఎవరైతే ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తారో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారో వారిని ప్రజలు ఎన్నుకోవాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మీ సత్యనారాయణ మూర్తి స్పష్టం చేశారు పండూరు గ్రామంలో వలవల ట్రస్టు గ్రామంలో అన్ని వర్గాల మన్ననలు పొందుతూ ప్రజా కార్యక్రమలు నిర్వహించడంలో ముందుంటుందని సంస్థ సేవలు అభినందనీయమన్నారు దళిత కాలనీలో మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవనరాం విగ్రహన్ని వలవల చారిటబుల్ ట్రస్టు చేయుతతో ఎమ్మెల్యే చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరిన చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపి సుధా చందు,జడ్పీటీసీ కె సత్యవతి, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా అమ్మభగవాన్ రథయాత్ర ఊరేగింపు

పరవాడ: శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్ అనుగ్రహ రథయాత్రను శ్రీ అమ్మ భగవాన్ భక్తులు బొద్దపువానిపాలెం గ్రామం నుండి ప్రారంభించి పరవాడ మీదుగా చింతల గొర్లెవానిపాలెం, కలపాక మీదుగా పాలవలసకు చేరుకున్నది.

ఈ రథయాత్రను సమస్త మానవాళి మంచి కోసం ప్రజలందరూ సుఖశాంతులతో జీవించడం కోసం ఘనంగా నిర్వహించారు. రథయాత్ర పొడవునా భక్తులందరూ పూలతో, జలాలతో శ్రీ కల్కి పరంజ్యోతి అమ్మాభగవాన్ కి నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో అప్పారావుజీ, సర్పంచ్ చుక్క రామునాయుడు, ఎమ్ పిటిసిలు సభ్యులు పైల శ్రీనివాసరావు, సిరపురపు అప్పలనాయుడు, పైల పోతునాయుడు, పైల సన్యాసిరావు మష్టారు, మాజిసర్పంచ్ అట్టా సన్యాసప్పారావు, మాజిజడ్ పిటిసి సభ్యులు బొద్దపు వెంకటరమణ, సాధన అధ్యక్ష కార్యదర్శులు పైల గోపాలకృష్ణ, షేక్ ఇస్మాయిల్, వెంకటరెడ్డిజీ, నూకరత్నంజీ, రెడ్డి వరలక్ష్మి మరియు ఇతర కల్కి మానవాసేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# చంద్రన్న బీమా బాండ్లు పంపిణీ



కంచరపాలెం: ప్రపంచ దేశాలలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా అభివృద్ధి సాధించడం జరుగుతున్నదని 37వ వార్డు టిడిపి అధ్యక్షుడు గంకల అప్పారావు పేర్కొన్నారు.

మంగళవారం తన వార్డు పరిధిలో గల జైభారత్ నగర్ గ్రామ కమ్యూనిటీ హాల్‌లో వార్డులో ఉన్న బడుగు, బలహీన వర్గాల వారికి సంక్షేమ పథకాలను అందజేశారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 114సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ప్రమీల, దుర్గాప్రసాద్, నారాయణమ్మ, అన్నపూర్ణ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# దోమలమందు పిచికారి



తేదీ 26 /12 /2017 నాడు అనగా మంగళ వరం నాడు సాయంత్రం 6:00 గంటలకు 37 వ వార్డ్ పరిధిలో గల జైభారత్నగర్ గ్రామం, ఇందిరానగర్-1లో దోమల సమస్య ఎక్కువగా ఉండటంతో పిల్లలు, పెద్దలు అనారోగ్యానికి గురిఅవుతున్నారని 37వ వార్డ్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గంకల అప్పారావుకు తెలియజేసారు . అయన వెంటనే స్పందించి జీవీఎంసీ అధికారులని సంప్రదించి దోమల మందు దగ్గరుండి కొట్టించారు. గ్రామ ప్రజలు జీవీఎంసీ అధికారులకు మరియు గంకల అప్పారావుకు ధన్యవాదాలు తెలియజేసారు.

మొదటి పేజీ తరువాయి

## గుజరాత్ నూతన సీఎంగా విజయ్ రూపానీ ప్రమాణ స్వీకారం

ఆరోసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైంది. ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రవిశంకర్ ప్రసాద్, నితిన్ గడ్కరీ, రాం విలాస్ పశ్వాన్, బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా, బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, బిహార్ ఉప ముఖ్యమంత్రి సుశీల్ మోదీ, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు యోగి ఆదిత్యనాథ్, వసుంధర రాజే సింథియా, రమణ్ సింగ్ హాజరయ్యారు.

## మద్య నిషేధం అమలుచేస్తా .. ఆ తర్వాతే ఓట్లు అడుగుతా

చంద్రబాబు చెబుతున్నారు. నాలుగేళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన చూసిన తర్వాత మరోసారి ఎలాంటి పరిపాలన కావాలో ప్రజలు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలు ఏమిటీ? అడ్వర్‌టైజ్‌మెంట్లు ఏమిటి? మహిళల రుణాలు మాఫీ చేస్తానన్నారు.. కానీ మాఫీ చేయకపోవడం మాత్రమే కాక కొత్త రుణాలు ఇవ్వడం మానేశారు. పొదుపు సంఘాల తరుపున బ్యాంకులకు కట్టాల్సిన డబ్బు కట్టడం లేదు. ఎన్నికలు అయిన వెంటనే చంద్రబాబు రుణాలు మాఫీ చేస్తానన్నారు.. చేశారా? నడిరోడ్డుపై ఒక దళిత అమ్మాయిని బట్టలు ఇప్పి కొడితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏం చేయాలో అది చేయకుండా తప్పుచేసిన వారిని వెనకేసుకొస్తున్నారు. ఎమ్మార్వో వనజాక్షి విషయంలో అంతే చేశారు. అన్యాయంగా రిషితేశ్వరీ అనే బాలిక చనిపోతే కనీసం అరెస్టులు లేవు. ప్రభుత్వం దగ్గరుండి అన్యాయపరులను కాపాడుతోంది. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేసే పనులు ఏమిటంటే.. నాన్నగారి హయాంలో చదువుల విప్లవం ఉండేది. ఆయన హయాంలో ఏది అనుకుంటే అది చదువుకున్నారు.

చంద్రబాబు పాలనలో తాగడానికి నీళ్లు ఉండవుగానీ, ఫోన్ చేస్తే మద్యం పంపిస్తారు. గతంలో ఎక్కడో ఉండే బెల్టు షాపులు.. ఇప్పుడు ఇళ్ల పక్కకే వచ్చాయి. అందుకే మన ప్రభుత్వం వచ్చాక కుటుంబాల్లో అప్యాయతలు పెంచే కార్యక్రమం చేస్తాం. అధికారంలోకి వచ్చాక మద్యం మూడు దఫాలుగా నిషేధిస్తాం. తాగే వారికి అది మానేలా ప్రత్యేక కౌన్సెలింగ్ ఇప్పిస్తాం. తాగుడుతో వచ్చే నష్టాలు వివరిస్తాం. వారి కోసం ప్రత్యేక ఆస్పత్రులు పెడతాం. 2018లోనో 2019లోనో ఎన్నికలు అవుతాయి. ఆ తర్వాత ఐదేళ్లకు మళ్లీ ఎన్నికలు వస్తాయి. ఆ ఎన్నికలనాటికి మద్యం పూర్తిగా నిషేధించిన తర్వాతే మీ ఓట్లు అడుగుతాను. ప్రతి పేదవాడికి మూడు సెంట్ల భూమి ఇస్తామన్నారు. ఈ నాలుగేళ్లలో ఒక్క ఇళు కూడా చంద్రబాబు ఇవ్వలేదు. మన ప్రభుత్వం వచ్చాక ప్రతి ఒక్కరికీ ఇళ్లు కట్టిస్తాం. ఆ ఇళ్లను అక్కాచెల్లెమ్మల పేరుతో రిజిస్ట్రేషన్ చేయిస్తా. ఆ ఇళ్ల సాయంతో పొందే రుణాలు పావలా వడ్డీకే ఇప్పిస్తాం అని వైఎస్ జగన్ హామీ ఇచ్చారు.

## పాక్ అధికారుల అకృత్యాలు

అధికారి కుల్‌భూషణ్ జాదవ్‌ను సోమవారం ఇస్లామాబాద్‌లో తల్లి అవంతి, భార్య చేతన్‌కుల్‌లు కలిసిన సంగతి తెలిసిందే. మంగళవారం వారిద్దరూ ఢిల్లీ చేరుకున్నారు. అనంతరం ఢిల్లీలో విదేశాంగ శాఖ మంత్రి సుష్మాస్వరాజ్‌ను కలిశారు.

అయితే ఇస్లామాబాద్ చేరుకున్నాక కుల్‌భూషణ్‌ను కలవడానికి ముందు అక్కడి అధికారులు చేతన్‌కుల్ నుంచి చెప్పులు తీసుకున్నారట. అంతేకాకుండా మంగళసూత్రం, నుదుటన బొట్టు తొలగించాల్సిందిగా డిమాండ్ చేసినట్లు వార్తలు వెలువడుతున్నాయి. కుల్‌భూషణ్‌తో మాతృభాషలో మాట్లాడనివ్వలేదని ఆయన్ని కలిసేముందు దుస్తులు మార్చుకోవాల్సిందిగా బలవంతం చేశారని సమాచారం. కుల్‌భూషణ్ భార్య, తల్లితో మాట్లాడుతున్నప్పుడు తీసిన ఫొటోలో అతని చెవి, మెడ వద్ద గాయాలు కన్పించాయి. దీన్ని బట్టి చూస్తే కుల్‌భూషణ్‌ను చిత్రహింసలకు గురిచేసినట్లు తెలుస్తోంది.

## ఢిల్లీ వాసులకు న్యూ ఇయర్ షాక్!

నీటిని సరఫరా చేస్తున్న 20వేల లీటర్ల పరిమితి దాటితే 20శాతం పన్ను చెల్లించక తప్పదు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్ నేతృత్వంలోని సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. జనవరి 1, 2018 నుంచి అమల్లోకి వస్తుంది. అయితే, నెలకు 20,000 లీటర్ల వినియోగం టారిఫ్‌లో ఎటువంటి మార్పు ఉండదని ప్రభుత్వం ప్రకటించింది. ఈ పరిమితికి మించి ఒక్క లీటర్ వినియోగం పెరిగినా మొత్తం వాడకంపై పన్ను చెల్లించాలని స్పష్టం చేసింది.

## న్యూఇయర్‌లో అతిగా తాగొద్దు

వారి వాహనాలు జప్తు చేయడంతో పాటు వాహనదారులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కేసులకు సంబంధించిన వివరాలు పాస్‌పోర్ట్, వీసా, ఆధార్ కార్డుకు అనుసంధానిస్తామని.. దీనివల్ల వారికి భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిలో 2015లో 2,500 మందికి, 2016లో 7,500 మందికి జైలుశిక్ష పడిందని డీసీపీ వెల్లడించారు. ప్రజలందరూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సూచించారు.

## దేవుడు శాసిస్తే రేపే రాజకీయాల్లోకి వస్తా

నిర్ణయం ప్రకటిస్తానని అంటున్నా. నా ఉద్దేశంలో యుద్ధం అంటే ఎన్నికలు. ఎన్నికలు ఇంకా రాలేదు కదా? ' అన్నారు.

మే నెలలో తన రాజకీయ రంగప్రవేశం గురించి రజనీ మాట్లాడుతూ.. 'దేవుడు శాసిస్తే రేపే రాజకీయాల్లోకి వస్తాను' అన్నారు. దాంతో రజనీ రాజకీయాల్లోకి రావడంపై రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. '2.ఓ' ఆడియో వేడుక కార్యక్రమంలో రజనీ సతీమణి లతా రజనీకాంత్ మాట్లాడుతూ.. తన భర్త రాజకీయాల్లో వస్తే ఎన్నో మార్పులు చోటుచేసుకుంటాయన్నారు.

## జన్మభూమి ప్రారంభంలోపు వినతులు పరిష్కరించాలి

నిర్వహించనున్న కార్యక్రమాల్లో అన్ని అంశాలపై దృష్టి సారించి పరిష్కరించాలని సూచించారు. చివరి రోజున బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్లకు సూచించారు.

3 రోజుల్లో వినతులన్నింటినీ పరిష్కరిస్తాం

విశాఖ జిల్లాలో మొత్తం లక్షా 73 వేల 667 వినతులు అపరిష్కృతంగా ఉన్నాయని, వాటన్నింటినీ మూడు రోజుల్లోగా పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఒక శాఖకు సంబంధించిన వినతులు మరొక శాఖ లాగిన్‌లో ఉండిపోవడం వల్ల పెద్ద ఎత్తున వినతులు పేరుకుపోతున్నాయన్నారు. అన్ని శాఖల ఐడీలు, యూజర్ పాస్‌వర్డ్‌లూ తెలుసుకుని సంబంధిత శాఖల జిల్లాఅధికారుల సమస్యల పరిష్కార దిశగా కృషి చేయాలని ఈ ప్రక్రియ మొత్తం రానున్న మూడు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.

జాయింట్ కలెక్టర్ జి. సృజన, జడ్‌పిసిఇఓ జయప్రకాష్ నారాయణ్, డిఆర్‌డిఎ పిడి సత్యసాయి శ్రీనివాస్, ఎన్‌ఐసి అధికారులు పాషా, మూర్తి, సిపిఓ రామశాస్త్రి, డ్వామా పీడీ కల్యాణ చక్రవర్తి, ఆర్.డబ్ల్యు,ఎస్ ఎస్‌ఇ మెహర్ ప్రసాద్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఏపీని డిజిటల్ హబ్‌గా మారుస్తా

వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. దీంతో విద్యుత్ స్తంభాల ఆధారంగా 23,800 కిలోమీటర్ల మేర రూ.330 కోట్ల ఖర్చుతో ఓఎఫ్‌సీ లైన్లు వేశారు. టెలిఫోన్, మొబైల్ సేవలు అందుబాటులో లేని 3,060 గ్రామాల్లోని 60 గ్రామాలకు కూడా ఈ సేవలను ఈ దశలో అందిస్తున్నారు. ఈ గ్రామాల్లో రేపటి నుంచి ఫోన్లు రింగవనున్నాయి.

రాష్ట్రవ్యాప్తంగా 100 గ్రామాల్లోని అన్ని ఇళ్లకు ఇంటర్నెట్ కనెక్షన్ ఇచ్చారు. లైన్లు వేయలేని చోట ఫ్రీ స్పేస్ ఆప్టిక్ కనెక్షన్ (ఎఫ్ఎస్‌సీ) పరిజ్ఞానంతో కనెక్షన్లు ఇచ్చారు. ఫలితంగా 20 కిలోమీటర్ల పరిధిలో వైర్‌లెస్ ఇంటర్నెట్ సేవలు పొందవచ్చు. రాష్ట్రంలోని 1.35 కోట్ల కుటుంబాలకు దశలవారీగా ఫైబర్ నెట్ కనెక్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ప్రాజెక్టులో భాగంగా తొలి దశలో 4 వేల పాఠశాలల్లో వర్చువల్ తరగతి గదులు ఏర్పాటు చేస్తున్నారు.

## పాక్ ఆర్మీపై భారత సైన్యం కాల్పులు

కూడా ప్రతీకారం తీర్చుకున్నట్లు తెలుస్తోంది. సోమవారం భారత ఆర్మీ సిబ్బంది నియంత్రణ రేఖను దాటి పాక్ రేంజర్స్‌పై కాల్పులు జరిపినట్లు నిఘా వర్గాలు సమాచారం. ఈ ఘటనలో ముగ్గురు పాక్ సైనికులు మృతిచెందగా.. మరో సైనికుడు గాయపడ్డాడు.

మరోవైపు ఈ ఘటనను పాకిస్థానీ మిలిటరీ మీడియా వింగ్ ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ కూడా వెల్లడించింది. రావ్లాకోట్‌లోని రూఖ్ చక్రీ సెక్టార్ వద్ద భారత సైనికులు రెచ్చగొట్టే విధంగా కాల్పుల ఉల్లంఘనకు పాల్పడ్డారని ఆరోపించింది. అయితే పాక్ బలగాలు వాటిని సమర్థంగా తిప్పికొట్టాయని పేర్కొంది.

2003లో భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. దీని ప్రకారం.. ఇరు దేశాల మధ్య అంతర్జాతీయ సరిహద్దు, నియంత్రణ రేఖ వెంబడి సైనికులు ఒకరిపై ఒకరు కాల్పులకు పాల్పడకూడదు. అయితే ఈ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ పాక్ అనేక సార్లు భారత సైనికులపై కాల్పులకు తెగబడుతూ వస్తోంది. ఈ ఏడాది డిసెంబర్ 10 వరకు 881 సార్లు పాక్ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. ఈ ఘటనల్లో 30 మంది సైనికులు, సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారు.

# విజయభాను సంపాదకీయం

## పాక్ కర్కశత్వం

పాకిస్థాన్‌లో ఉరిశిక్ష పడిన భారతీయుడు కుల్‌భూషణ్ జాదవ్‌ను ఎట్టకేలకు ఆయన భార్య, తల్లి వెళ్ళి చూడగలగడం ఊరట కలిగిస్తున్నది. పరాయిదేశంలో, సైనిక న్యాయం అమలవుతున్న చోట, మెడపై ఉరితాడు ఎప్పుడు బిగుసుకుంటుందో తెలియని స్థితిలో, ఇక్కడ కన్న తల్లి, కట్టుకున్న భార్య అనుభవించే కడుపుకోత, గుండెకోత వర్ణనాతీతం. జాదవ్ కుటుంబాన్ని కలుసుకోనిచ్చిన తీరు కూడా పాకిస్థాన్ ప్రభుత్వ కర్కశత్వాన్ని బయటపెట్టింది. జాదవ్‌ను గాజు తెర నుంచి మాత్రమే చూసే అవకాశం లభించింది. ఇంటర్‌కమ్ ద్వారా మాట్లాడనిచ్చారు. ఈ సందర్భంగా తీసిన జాదవ్ ఫోటోలను గమనించిన నిపుణులు- ఆయన తలపై, చెవు దగ్గర గాయాలున్నాయని, వీటిని బట్టి అతడిని చిత్రహింసలు పెట్టారని తెలుస్తున్నదని అంటున్నారు. మానవతా దృక్పథంతో జాదవ్‌ను కలుసుకోవడానికి ఆయన కుటుంబానికి అనుమతినిచ్చినట్టు పాకిస్థాన్ చెప్పుకున్నది. కానీ జాదవ్ కేసు అంతర్జాతీయ న్యాయస్థానంలో ఉన్నది. తమ తప్పేదీ లేనట్టుగా వ్యవహరించాలని పాకిస్థాన్ భావిస్తున్నది. అంతర్జాతీయంగా వస్తున్న ఒత్తిడి మూలంగా జాదవ్‌ను కలుసుకోవడానికి కుటుంబాన్ని అనుమతించడం పాకిస్థాన్‌కు తప్పనిసరి అయింది. శత్రు దేశానికి చెందిన యుద్ధ ఖైదీ దొరికినా సరే, అతడి పట్ల మానవీయంగా వ్యవహరించాలనేది ఆధునిక నీతి, అంతర్జాతీయ న్యాయసూత్రం. జాదవ్ భారతీయ పౌరుడు అయినందు వల్ల వియెన్నా ఒడంబడిక ప్రకారం అతడిని కలుసుకునే అవకాశం భారతీయ దౌత్య కార్యాలయానికి కల్పించాలె. కానీ భారత్ ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పాకిస్థాన్ అంగీకరించడం లేదు. ఇప్పుడు అనివార్యపరిస్థితుల్లో కుటుంబానికి కలుసుకునే అవకాశం కల్పించింది. కుల్‌భూషణ్ జాదవ్ గూఢచార కార్యకలాపాలు నిర్వహిస్తున్నప్పుడు బెలూచిస్థాన్‌లో నిర్బంధించామని పాకిస్థాన్ చెబుతున్నది. కానీ భారత్ చెబుతున్న ప్రకారం- జాదవ్ వ్యాపార నిమిత్తం ఇరాన్ వెళ్లారు. గత మార్చి నెలలో ఇరాన్ సరిహద్దు ప్రాంతంలో ఉన్న ఆయనను పాకిస్థాన్ గూఢచార సంస్థ అయిన ఐఎస్ఐ కిడ్నాప్ చేసి బెలూచిస్థాన్‌కు తరలించింది. ఆ తరువాత అక్కడ నిర్బంధించినట్టు కట్టుకథ వినిపిస్తున్నది. పాకిస్థాన్ ప్రభుత్వం జాదవ్‌పై నిష్పాక్షిక విచారణ జరిపిందా అంటే అదీలేదు. అంతర్జాతీయ న్యాయసూత్రాలను అంతకన్నా పాటించడం లేదు. పాకిస్థాన్ సైనిక న్యాయస్థానం తూతూ మంత్రంగా విచారణ తతంగాన్ని సాగించి, ఏప్రిల్ నెలలో జాదవ్‌కు మరణ శిక్ష విధించింది. జాదవ్ తాను భారత గూఢచారినని అంగీకరించాడని, తన కార్యకలాపాలను వెల్లడించాడని అంటూ పాకిస్థాన్ ఒక వీడియోను విడుదల చేసింది. కానీ అది బోగస్ వీడియో అని భారత్ కొట్టివేసింది. జాదవ్‌ను కాపాడటానికి పాకిస్థాన్‌తో జరిపిన సంప్రదింపులు సత్ఫలితాలను ఇవ్వక పోవడంతో, మే నెలలో భారత్ హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. హేగ్ న్యాయస్థానం మరణ శిక్షణను నిలిపివేసింది. దీనిపై విచారణ సాగుతున్న నేపథ్యంలో, ఇప్పట్లో మరణ శిక్షణను అమలు చేయబోమని పాకిస్థాన్ ప్రకటించక తప్పలేదు. పాకిస్థాన్‌లో ప్రధాని తో సహా దేశ నాయకులకే న్యాయం అందే దిక్కు లేదు. ఎన్నికయిన ప్రభుత్వం ఉన్నా లేక పోయినా సైనిక శాసనమే అమలులో ఉంటుంది. కుల్‌భూషణ్ జాదవ్‌ను సైనిక న్యాయస్థాన మే విచారించింది. ఈ నేపథ్యంలో కుల్‌భూషణ్‌ను న్యాయస్థానంలో విచారించామని, గూఢచర్య ఆరోపణ రుజువై శిక్ష విధించామని పాకిస్థాన్ చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉన్నది. పాకిస్థాన్ చెర నుంచి కుల్‌భూషణ్‌ను విడిపించుకోవడానికి భారత్ అంతర్జాతీయ న్యాయస్థానం ద్వారా, ఇతర దేశాల ద్వారా చేయగలిగినంత కృషి చేస్తూనే ఉన్నది. కానీ పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఉన్నప్పటికీ, సైన్యం పెత్తనం చేయడం పెద్ద సమస్యగా మారింది. కుల్‌భూషణ్ విషయంలో మెతకగా వ్యవహరిస్తే, సైన్యం ఆగ్రహిస్తుందనీ, అతివాదులు వ్యతిరేక ప్రచారం సాగిస్తారని పాకిస్థాన్ ప్రభుత్వం భయపడుతున్నది. అయినప్పటికీ, విదేశాల నుంచి ఒత్తిడి తీవ్రం చేయడం వల్ల పాకిస్థాన్ దిగిరాక తప్పదు. కుల్‌భూషణ్ జాదవ్ విముక్తి కోసం ప్రయత్నం సాగిస్తూనే, మిగతా ఖైదీలను విడిపించుకోవడానికి కృషి చేయాలె. పాకిస్థాన్ జైళ్ళలో దాదాపు ఐదు వందల మంది మత్స్యకారులు, మరో యాభై మంది సాధారణ పౌరులు ఉన్నారు. ఇదే రీతిలో పాకిస్థానీయులు ఇక్కడి జైళ్ళలో ఉన్నారు. అప్పుడప్పుడు పరస్పరం ఖైదీలను విడిపించుకోవడం సాగుతూనే ఉన్నప్పటికీ, సమస్య పూర్తిగా పరిష్కారం కావడంలే దు. పాకిస్థాన్ పొరుగు దేశమైనందు వల్ల ద్వైపాక్షిక సంబంధాలు నెలకొల్పుకోవడం తప్పనిసరి.

## వణుకుతున్న పంజాబ్



చండీగఢ్ : ఉత్తర భారతం చలికి గజగజ వణుకుతోంది. ఎన్నడూ లేనంత స్థాయిలో రికార్డు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రధానంగా హర్యానా, పంజాబ్, ఢిల్లీ, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాల్లో అతితక్కువ స్థాయిలో ఉష్ణోగ్రతలు రికార్డు అవుతున్నాయి. పంజాబ్‌లోని అదమ్‌పూర్‌లో సోమవారం అతి తక్కువగా 3.7 డిగ్రీల సెల్సీయెస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఇవే గణాంకాలు బుధవారం నాడు కూడా నమోదయ్యాయి. హర్యానాలో కూడా.. సగటు ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. అమృత్‌సర్‌లో 5.4 డిగ్రీలు, ఫరీద్‌కోట్, గురుదాస్‌పూర్‌లలో 6.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అదే విధంగా లూధియానాలో 5.8, హల్వారాలో 5.9, పఠాన్‌కోట్‌లో 7, చండీగఢ్, పాటియాలలో 8.5 డిగ్రీలు నమోదయ్యాయి. హర్యానాలోని హిస్సార్‌లో 6.1, కర్నాల్ ఏరియాలో 6.5, రోహతక్‌లో 6.4, అంబాలా, సిర్సాలో 6.6 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది.

## వాళ్లతో ఉంటే.. మా నాన్న సత్య హరిశ్చంద్రుడే!



రాంచీ : దాణా కుంభకోణం.. సీబీఐ కోర్టు తీర్పుపై బీహార్ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జైలుకు పంపించి.. లాలూ ప్రసాద్ యాదవ్‌ను రాజకీయంగా సమాధి చేశామని అనుకుంటే.. అది వారి మూర్ఖత్వమేనని తేజస్వి యాదవ్ అన్నారు. తప్పుడు ఆలోచనలు చేస్తున్న ప్రతిపక్షాలు తగిన మూల్యం చెల్లించుకుంటాయని ఆయన అన్నారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి జగన్నాథ్ మిశ్రా సహా మరికొందరిని సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. సీబీఐ కోర్టు తీర్పు వెలువడిన రెండు రోజుల అనంతరం.. తేజస్వి యాదవ్ స్పందించడం గమనార్హం.

లాలూ ప్రసాద్ యాదవ్‌ను జైలుకు పంపిస్తే.. ఆయన పని అయిపోతుందని ప్రతిపక్షాలు అనుకోవడం మూర్ఖత్వానికి నిదర్శనం అని ఆయన చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒకవేళ లాలూప్రసాద్ యాదవ్ బీజేపీతో కలిసుంటే.. వారికి మా నాన్న రాజా హరిశ్చంద్రుడిలా కనిపించేవారని అన్నారు. సీబీఐ కోర్టు తీర్పులో కుట్ర దాగుందని అయన అనుమానాం వ్యక్తం చేశారు. ఈ తీర్పును హైకోర్టులో సవాల్ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. హైకోర్టులో తగిన న్యాయం జరుగుతుందనే ఆశాభావాన్ని తేజస్వి యాదవ్ వ్యక్తం చేశారు.

## బీజేపీ మంత్రులకు సుబ్బా సూచన!

న్యూఢిల్లీ: బీజేపీ మంత్రులు విదేశీ దుస్తులు ధరించకుండా నిషేధం విధించాలి. అంతేకాకుండా బీజేపీ మంత్రులు మద్యం కూడా ముట్టుకోకూడదు. ఈ మేరకు పార్టీ క్రమశిక్షణ చర్యలను అమలుచేయాలని ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి సూచించారు. బీజేపీ మంత్రులు భారతీయ వాతావరణానికి అనుకూలంగా దుస్తులు వేసుకోవాలని హితవు పలికారు. పాశ్చాత్య సంస్కృతి దుస్తులు ధరించడమంటే విదేశీ బానిసత్వానికి లొంగిపోవడమేనని విమర్శించారు.

'పాశ్చాత్య దుస్తులంటే విదేశీ బానిసత్వాన్ని అంగీకరించడమే. మంత్రులు భారతీయ వాతావరణానికి అనుకూలమైన దుస్తులు వేసుకునేలా బీజేపీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 49 మద్యపానాన్ని నిషేధించాలని సూచిస్తోంది. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నేను కోరుకోవడం లేదు కానీ బీజేపీ తన క్రమశిక్షణలో దీనిని కూడా భాగం చేసుకోవాలి' అని సుబ్రహ్మణ్యస్వామి వరుసగా ట్వీట్ చేశారు.

పార్లమెంటు సెంట్రల్‌హాల్‌లో జరిగిన పండిట్ మదన్ మోహన్ మాల్వియా జయంతి ఉత్సవాల్లో ఎన్డీయే మంత్రులు పాల్గొనలేదని సుబ్రహ్మణ్యస్వామి ట్వీట్ చేశారు. ఈ నేపథ్యంలోనే బీజేపీ మంత్రులు వెస్టర్న్ దుస్తులు ధరించకూడదంటూ స్వామి ఈ మేరకు ట్వీట్ చేశారు.

## అంబులెన్స్‌లో మద్యం.. డాక్టర్ల చిందులు

మీరట్: అంబులెన్స్.. ఆపదలో ఉన్న వ్యక్తిని కాపాడే వరప్రదాయిని. రోడ్లపై అంబులెన్స్ శబ్దం వినిపిస్తే.. ప్రధానులు సైతం తప్పుకుని దారిస్తారు. ఇటువంటి అంబులెన్స్‌ను ఉత్తర్ ప్రదేశ్‌లోని ఒక ఆసుపత్రి పూర్వ విద్యార్థులు మద్యాన్ని తరలించడం కోసం? వినియోగించడం ప్రజలను దిగ్గ్రారేతికి గురి చేసింది.

ఉత్తర్ ప్రదేశ్ మీరట్‌లోరి లాలా లజపతిరాయ్ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో.. మద్యాన్ని తరలించడం కోసం అంబులెన్స్‌ను ఉపయోగించు కున్నారు. అంతేకాక సరదా కోసం రష్యా నుంచి బెల్లీ డ్యాన్సర్లను పిలిపించుకుని.. హడావుడి చేశారు.

లాలాలజపతి రాయ్ మెడికల్ కాలేజ్‌లో వైద్య విద్యను అభ్యసించిన 1992 బ్యాచ్ పూర్వ విద్యార్థులు.. సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ క్రమంలో పూర్వ విద్యార్థులు.. సెలబ్రేషన్స్‌ను అట్టహాసంగా నిర్వహించేందుకు మద్యం, మగువలను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా మద్యాన్ని తరలించేందుకు అంబులెన్స్ వాహనాన్ని వినియోగించారు. రష్యాను పిలిపించిన బెల్లీ డ్యాన్సర్లతో కలిసి వైద్యులు కూడా చిందులు వేశారు.

ఈ విషయంపై మెడికల్ కాలేజ్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ వినయ్ అగర్వాల్ మాట్లాడుతూ.. ఈ ఘటన గురించి తనకు అప్పుడే తెలిసిందని చెప్పారు. . ఆ కార్యక్రమ నిర్వాహకుల నుంచి సమాధానం రావాల్సి ఉందని, మద్యం సరఫరాకు వినియోగించిన అంబులెన్సు మెడికల్ కాలేజీకి సంబంధించినదేనా లేదంటే ప్రైవేటు ఆస్పత్రికి చెందినదా అన్న విషయంపై క్లారిటీ లేదని, ఘటనపై సమగ్రంగా దర్యాప్తు చేస్తామని ఆయన తెలిపారు. ఈ ఘటనను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సైతం తీవ్రంగా ఖండించింది. ఈ పార్టీలో పాల్గొన్న వైద్యులపై ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోందని ప్రభుత్వం వర్గాలు చెబుతున్నాయి.

## కవి సమయం

### ఆడపిల్ల

ఆడపిల్ల పుట్టినప్పుడే 'మైనస్' అన్న పెదవి విరుపులు
ఇవి ఏమీ తెలియని పసిపాప బోసినవ్వులు
యుక్త వయసు రాగానే మగపిల్లల మధ్యకెళ్ళొద్దని
తల్లి చీవాట్లు
చదివింది చాలులే ఆడపిల్లకు చదువెందుకని
తండ్రి అరుపులు
ఉద్యోగం చేసే ఆడవారి పట్ల
తోటివారి ఆకలిచూపులు
మగమహారాయుడిలా ఉద్యోగం చేస్తుందని
చుట్టుపక్కల వాళ్ళ సూటిపోటు మాటలు
అన్ని రంగాల్లో మగవాళ్ళతో
సమానంగా వున్నా
ఆడవాళ్ళకు తప్పలేదు ఈ బాధలు

...కవితా రచన
వైదా ఈశ్వరరావు
సెల్ నెం:7674942843

## పంచాంగం

మాసం : ధనుర్మాసం; తిథి : నవమి రా.8.16; రేవతి రా.8.56; వ.ఉ.9.00ల 10.34.

బుధవారం 27-12-2017

**మేషం :** ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. నిరుద్యో గులు భేషజాలకు పోకుండా ఏ చిన్న అవకాశం దొరికినా సద్వినియోగం చేసు కోవటం మంచిది.విద్యార్థి నులకు ప్రేమ వ్యవహారాల్లో భంగపాటు తప్పదు. మిత్రు లను కలుసుకుంటారు.

**వృషభం :** వైద్యులకు శస్త్రచికిత్స చేయునపుడు మెళుకువ అవసరం. ధన వ్యయం, చెల్లింపులలో మెలకువ వహించండి. కాంట్రాక్టర్లు, బిల్డర్లకు నిర్మాణ పనులలో ఊహించని చికాకు లెదుర్కోవలసి వస్తుంది. సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు.

**మిధునం :** ఆకస్మికంగా ప్రయాణాలు వాయిదాపడతాయి. స్త్రీలకు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. భాగస్వామికుల మధ్య కొత్త విష యాలు చర్చకు వస్తాయి. లీజు, ఏజెన్సీలు, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి.

**కర్కాటకం :** రియల్ ఎస్టేట్ రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. గతంలో నిలిపివేసిన పనులు పునఃప్రారంభిస్తారు. ఖర్చులు పెరిగినా ప్రయోజనకరంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి పంప కాలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారాల్లో పెరిగిన పోటీని తట్టుకోవటానికి బాగా శ్రమించాలి. ఆలయాలను సందర్శిస్తారు.

**సింహం :** సాంఘిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మీ పనుల సాను కూలతకు పలుమార్లు తిరగవలసి ఉంటుంది. బ్యాంకు నుంచి పెద్దమొత్తంలో నగదు డ్రా చేసే విషయంలో జాగ్రత్త అవసరం. పాత వస్తువులను కొంటే ఇబ్బందులు తప్పవు.

**కన్య :** రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. మీ సమర్థతపై ఎదుటివారికి విశ్వాసం ఏర్పడుతుంది. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయల వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. దుబారా ఖర్చులు అధికం.

**తుల :** రావలసిన ధనం చేతికందడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరుతుంది. స్త్రీల పట్టుదల వల్ల కుటుంబ సౌఖ్యం అంతగా ఉండదు. దంపతుల మధ్య అన్యోన్యత నెలకొంటుంది. హోటల్, కేటరింగ్ రంగాల్లో వారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఒకానొక సందర్భంలో మిత్రుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది.

**వృశ్చికం :**నిత్యావసర వస్తు వ్యాపారులకు స్టాకిస్టులకు పురోభివృద్ధి. బంధువుల రాక వల్ల మీరు కొంత అసౌకర్యానికి లోనవుతారు. దైవ సేవా కార్య క్రమంలో చురుకుగా పాల్గొంటారు. కోర్టు వ్యవ హారాలు కొత్త మలుపు తిరుగుతాయి. మీ మాటే నెగ్గాలన్న పంతం విడ నాడండి.

**ధనుస్సు :** స్త్రీలు కుటుంబ పరిస్థితులతో సర్దుకుపోవడం క్షేమ దాయకం. నూతన పరిచయాలు మీ పురోభివృద్ధికి నాంది పలుకుతాయి. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు వాయిదా పడ తాయి.

**మకరం :**మనశ్శాంతి కోసం కొన్ని విషయాల్లో సర్దుకు పోవటం క్షేమదాయకం. మీ సంతానం అత్యుత్సాహాన్ని అదుపులో ఉంచటం మంచిది. స్త్రీలకు పనివారితో ఒత్తిడి, చికాకులు తప్పవు.బంధుమిత్రుల నుంచి ఒత్తిడి, మొహమ్మాటాలు ఎదుర్కొంటారు. ప్రముఖ ఆలయాల్లో దైవదర్శనాలు అతికష్టం మీద అనుకూలిస్తాయి.

**కుంభం :** మీ ఏమరుపాటుతనం వల్ల పత్రాలు విలువైన వస్తువులు చేజారిపోయే ఆస్కారం ఉంది. రాజకీయాలలో వారికి ప్రత్యర్థులు పెరుగు తున్నారు అని గమనించండి. ప్రముఖుల కలయికతో పనులు సానుకూల మవు తాయి. చీటికి, మాటికి ఎదుటివారిపై అసహనం ప్రదర్శిస్తారు. విద్యార్థులకు దూర ప్రాంతాల్లో ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**మీనం :** ఉపాధ్యా యులకు అదనపు బాధ్యతలు, పనిభారం వంటి చికాకులు తప్పవు. స్త్రీలపై శకునాలు, చుట్టుపక్కల వారి వ్యాఖ్యలు తీవ్ర ప్రభా వం చూపుతాయి. కాంట్రాక్టర్లకు రావలసిన బిల్లుల వసూలులో ప్రయాసలను ఎదుర్కొంటారు.

# హనుమంతుని వేదాంత కథ

## సంకీర్తన



ఒక రోజు శ్రీ రాముడు హనుమంతుని దగ్గరికి పిలిచి హనుమా !నేను చెప్పిన వేదాంత విషయాలన్నీ విన్నావు కదా. దేహ, జీవ, పరమాత్మలకు సమన్వ యము చేస్తూ చెప్పు అని కోరాడు .అదే శిరోధార్యంగా భావించిన పరమ భక్త శిఖామణి మారుతి శ్రీ రామా ! వేదాంత రహస్యము తెలిసిన తరువాత కూడా ఈ దేహం ఉన్నంత వరకు దేహాన్ని, జీవుణ్ణి , పర మాత్మను వేరు వేరుగానే భావించాలి. దేహ దృష్టితో పరమేశ్వరుని ధ్యానిస్తూ ,సేవించాలి. అన్ని భావాలను త్యజించి, శరణాగతి పొందాలి. ఇతరు లకు ఉపకారం చేస్తూ, వారు కూడా భగవంతుని స్వరూపంగా భావించి, సేవించాలి. ఇలాంటి దానినే భక్తి లక్షణం అంటారు. ఇదే విశిష్టాద్వైత సిద్ధాంతం. జీవుడు వేరు, పరమాత్మ వేరు అని భావిస్తూ, భగవంతుని స్మరిస్తూ ...భగవంతుని పూజలు చేస్తూ ...భగవంతుని మూర్తులను చూసి ఆనందిస్తూ ఉండటాన్నే ద్వైతం అంటారు. జీవుడు, పరమాత్మ ఒక్కరే .ఎందులోను భేదం అనేది లేదు అని భావనలో, ఆచరణలో చూపించటం జ్ఞాన లేక, విజ్ఞాన లక్షణం అంటారు. ఇదే అద్వైత భావన. దేహ బుధ్యాతు దాసోహం, జీవ బుద్ధ్యాతు త్వదంశః ఆత్మా బుధ్యాతు త్వమేవాహం ఇతి మే నిశ్చితా మతిహ్ రామా ! దేహ దృష్టిలో నేను నీకు దాసుడిని .జీవ దృష్టిలో నీవు పరమాత్మవు. నీ అంశ చేత నేను జీవ స్వరూపుడను.పరమాత్మ దృష్టిలో నీవే నేను-నేనే నీవు. ఈ మూడు లక్షణాలు నాలోనూ, నీలోను ఉన్నాయి. ఇంక భేదానికి అవకాశమే లేదు. అని స్పష్ట పరచాడు హనుమంతుడు.. అంజనా నందనుడి సమాధానం విని పరమానంద భరితుడయ్యాడు దాశరధి. త్వమేవాహం, త్వమేవాహం అని చాలా సార్లు హనుమను అభినందించాడు. యత్రాస్తి భోగో నహి తత్ర మోక్షః యత్రాస్తి మోక్షో నహి తత్ర భోగః శ్రీ మారుతిత్సేవన తత్పరాణాం భోగశ్చ, మోక్షశ్చ, కరస్త యేవ అంటే ఎక్కడ భోగం ఉంటుందో అక్కడ మోక్షం ఉండదు. ఎక్కడ మోక్షం ఉంటుం దో అక్కడ భోగానికి అవకాశమే లేదు. కానీ శ్రీ హనుమ సేవా తత్పరులైన వారికి భోగమూ ,మోక్షమూ రెండు తప్పక లభి స్తాయి అని శ్రీ రాముడు వరం అను గ్రహించాడు. దానికి వెంటనే ఆంజ నేయుడు నువ్వు శివుడవు. నేను భద్రుడను.నీకూ నాకు భేదమే లేదు అని చెప్పాడు.

### చిటికెల భాగవతం

అయోధ్యలో ఉన్నంత కాలం శ్రీ రామునికి సర్వ సేవలు హనుమంతుడే చేశాడు. ఇది చూసి సీత లక్ష్మణుడు, భరత శత్రుఘ్నులు చాలా బాధ పడుతున్నారు. వారికి రాముని సేవలు చేసే అవకాశమే రావటం లేదు. రాత్రి వేళల్లో సీతాదేవి చేయాల్సిన సేవలకు హనుమ అడ్డం వస్తున్నాడు. వీరంతా కలిసి ఆలోచించి,ఒక ప్రణాళిక సిద్ధం చేసుకొన్నారు. అన్ని సపర్యలు తామే చేసేటట్లు హనుమకు మాత్రం అతి చిన్నది అయిన ఒక పని అప్పగించారు. అదే చిటికెల కార్యక్రమం .ఆ పనినైనా తనకు ఉంచినందుకు పరమానంద పడ్డాడు మారుతి. అందరికి అంగీకారమైన పరిష్కారం లభించింది. అయోధ్యలో ఉన్నంత కాలం శ్రీ రామునికి సర్వ సేవలు హనుమంతుడే చేశాడు. ఇది చూసి సీత, లక్ష్మణుడు,భరత శత్రుఘ్నులు చాలా బాధ పడుతున్నారు . వారికి రాముని సేవలు చేసే అవకాశమే రావటం లేదు .రాత్రి వేళల్లో సీతాదేవి చేయాల్సిన సేవలకు హనుమ అడ్డం వస్తున్నాడు. వీరంతా కలిసి ఆలోచించి, ఒక ప్రణాళిక సిద్ధం చేసుకొన్నారు. అన్ని సపర్యలు తామే చేసేటట్లు హనుమకు మాత్రం అతి చిన్నది అరున ఒక పని అప్పగించారు. అదే చిటికల కార్యక్రమం. పగలంతా గడిచి పోయింది. సీతాదేవి శ్రీ రాముని గదిలోకి ప్రవేశించింది. హనుమ బయటకు వచ్చేశాడు. తలుపులు మూసేశారు దంపతులు. రాముడు ఎప్పుడు ఆవలిస్తాడో తెలీదు అందుకని హనుమ విడువకుండా చిటికెలు వేస్తూనే ఉన్నాడు. రాముడికి ఆవులింతలు వచ్చి, ఉక్కిరి బిక్కిరి అవుతున్నాడు. పథకం బెడిసికొట్టింది. మళ్ళీ అంతా సమావేశమై సేవలన్నీ ఆంజనేయుడే చేయాలి అని నిర్ణయించారు.